18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

శనివారం 14 సెప్టెంబరు 2024 పేజీలు 8


## వైభవంగా శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు



వివరాలు 8 లో

# సమిష్టిగా ఒంగోలును అభివృద్ధి చేసుకుందాం

రాష్ట్రంలోనే ఒంగోలు నగరాన్ని నంబర్ వన్ స్థానంలో నిలుపుదాం

ఇళ్ల స్థలాల్లో అనర్హులను తొలగిస్తాం, అర్హులకు రెండు సెంట్లు స్థలం

కార్పొరేషన్ కౌన్సిల్‌లో శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్

కార్పొరేషన్‌లో ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు, జనార్ధన్, విజయకుమార్‌లు ప్రమాణ స్వీకారం

కౌన్సిల్ సమావేశానికి వైసిపి కార్పొరేటర్లు డుమ్మా



**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** సమిష్టిగా ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేసుకుంటూ రాష్ట్రంలోనే ఒంగోలు నగరాన్ని నంబర్ స్థానంలో నిలుపుకుందామని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ మీటింగ్ మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో జరిగింది. సమావేశానికి ఎక్స్‌అఫిషియో సభ్యుల హోదాలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ కుమార్ మొదటి సారిగా హాజరయ్యారు. ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కౌన్సిల్ సమావేశంలో జరిగింది. సమావేశంలో అనేక అంశాలు చర్చకు వచ్చాయి. 10 అంశాలతో రూపొందించిన అజెండాల్లో ఒక్క అంశం వాయిదా వేశారు. మిగిలిన అంశాలను ఆమోదించారు. నవర్నాలు పేదలందరికి ఇళ్ల పథంలో స్థలాలను అభివృద్ధి చేసేందుకు గాను జరిగిన పనుల్లో రూ. 1.64 కోట్లు చెల్లించే విషయం ధృవీకరించే విషయాన్ని కౌన్సిల్‌లో వాయిదా వేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ నవరత్నాలు, పేదలందరికి ఇళ్ల కోసం ఏర్పాటు చేసిన లే అవుట్ల అభివృద్ధి పనులు, భూమి మిగతా 3లో...



## బాలినేని అవినీతి, అక్రమాలను ఆధారాలతో బయట పెడతా

- వియ్యంకుడు భాస్కర్‌తో కలిసి ప్రభుత్వ భూములు దర్జాగా కబ్జా
- అనంతపురం గ్రామంలో 128 ఎకరాలు ప్రభుత్వ భూమి ఆక్రమణ
- బంకింగ్ హాం కెనాల్ కాలువ భూమి 189 ఎకరాలు ఆక్రమణ
- ఒంగోలు ప్రజలకు బాలినేని క్షమాపణలు చెప్పాలి
- మీడియాతో టిడిపి నాయకులు చెంగలశెట్టి అశోక్

3 లో...

# వరద నష్టంపై ఇంటింటి సర్వే

రియల్ టైంలో యాప్‌లో నమోదుకు కలెక్టర్ ఆదేశాలు





**బాపట్ల మేజర్‌న్యూస్:** వరద విపత్తుతో దెబ్బతిన్న గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. లంక గ్రామాలలో ఇంటింటా సర్వేపై స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో శుక్రవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.కృష్ణా నది వరదకు బాపట్ల జిల్లాలోని లంక గ్రామాలు అధికంగా దెబ్బ తిన్నాయని కలెక్టర్ తెలిపారు.24 లంక గ్రామాలలోని నష్టాన్ని సర్వేలో క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. నష్టం అంచనాల సర్వే కొరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఇందుకోసం నూతన యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. వరద ధాటికి దెబ్బ తిన్న ప్రతి ఇంటిని సర్వే సమయంలో ఫోటో తీయాలని, యాప్ ద్వారా సదరు ఇంటి యజమాని ఫోటోను తీసుకోవాలన్నారు. దెబ్బతిన్న గృహం వివరాలు స్పష్టంగా పొందుపరచాలన్నారు. ఆ ఇంటిలో టీవీ, ఫ్రిజ్ దెబ్బ తింటే వాటి కంపెనీ పేర్లతో సహా వివరాలు నమోదు చేయాలన్నారు. ఎవరివైనా వాహనాలు దెబ్బతింటే సర్వే యాప్ లో వాటి ఫోటోలు తీయాలని, సదరు వాహనం కంపెనీ పేరునూ నిక్షిప్తం చేయాలన్నారు. ప్రాథమికంగా 13 పక్కాగృహాలు దెబ్బతినగా, 163 కచ్చా గృహాలు, మరికొన్ని గృహాలు దెబ్బతిన్నాయన్నారు. జీవనోపాధి కోల్పోయి ఉంటే వాటి ఫోటోలను తీసి యాప్‌లో పంపాలన్నారు. పశువులకు సంబంధించిన షెడ్లు వివరాలు పొందు పర్చాలన్నారు. లంక గ్రామాలలో కొందరికి ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు లేవని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. యుద్ధ ప్రాతిపదికన వారికి బ్యాంకు ఖాతాలు తెరిచి, ఆధార్ కార్డులు ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి, బాధితులకు మేలు జరిగేలా పనిచేయాలన్నారు. ప్రతి మిగతా 3లో...

# వరద బాధితులకు సర్పంచ్‌లు దాతృత్వం

సర్పంచ్‌లను అభినందించిన ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి, సంక్షేమం జరగాలన్న చంద్రబాబుతోనే సాధ్యం అని, రాజకీయాలకు అతీతంగా వరద బాధితులు ను ఆడుకునేందుకు ముందుకు రావటం అభినందనీయం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నియోజకవర్గంలో రాజకీయాలకితీతంగా పలువురు సర్పంచులు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని శుక్రవారం తన నివాసంలో కలుసుకొని వరద బాధితులకు మేము సైతం అంటూ ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గొట్టిపాటి లక్ష్మి ద్వారా బెజవాడ వరద బాధితులకు అందే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తమ ఆర్థిక సహాయ నిధిని అందజేయాలని ఈ సందర్భంగా సర్పంచులు కోరారు. దీనిపై డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దాతృత్వంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చిన మీ అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆమె అన్నారు. ఇదే విధంగా దర్శి అభివృద్ధి కూడా అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆమె పిలుపునిచ్చారు. మీరు చూస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు వరద నుండి ప్రజలను రక్షించేందుకు ప్రజల జీవనం యధాస్థితికి తెచ్చేందుకు ఆయన పడ్డ తపన పది రోజులు ఎనిమిది పదుల వయసులో ఆయన పడ్డ కష్టం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి అవసరమని, మీరంతా తెలుసుకొని ఉంటారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్, రాష్ట్ర యావత్ మంత్రులు శాసనసభ్యులు, తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, మిగతా 3లో...

## 18న జనసేనలోకి కంది రవిశంకర్

పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక



వివరాలు 8 లో

## మనసు కవి ఆత్రేయ 35వ వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అపురూప అగమ్య అగోచర అద్భుత శక్తి అయిన మనసును అక్షరాలలో ఆవిష్కరిం చిన మహాకవి ఆత్రేయ అని ఆదం షఫీ కొనియాడారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో సెప్టెంబర్ 13న జరిగిన మనసుకవి ఆత్రేయ 35వ వర్ధంతి సభకు ఆదం షఫీ అధ్యక్షత వహించారు .ఆత్రేయ మౌనమే నీ భాష ఓ మూగ మనసా అనే పాటలో మనసు స్వభావాన్ని మనిషి తత్వాన్ని జీవిత సత్యాన్ని అద్భుతంగా విశ్లేషించారు. ము ఖ్యఅతిథిగా విచ్చేసిన సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ ఆత్రే య 483 చిత్రాలకు 1679 పాటలు రచించారని 153 చిత్రాలకు సంభాష ణలు రచించి అలరి ంచాలని వివ రించారు. ఈ సభలో ఏం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి, కాళిదాసు, పువ్వాడ వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొని ఆత్రేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## కొండమంజులూరు విద్యార్థిని ప్రతిభ



బాపట్ల, మేజర్‌న్యూస్: 30వ జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ స్థాయిలో నిర్వహించబడిన పోస్టర్ కాంపిటీషన్ నందు బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గ జక్కవరం పంగులూరు మండలం కొండమంజులూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.భవ్య శ్రీ జాతీయస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. కుమారి భవ్యశ్రీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఐ.కవిత, ఉపాధ్యాయులు, బాపట్ల-చీరాల ఉప విద్యాశాఖ అధికారులు జి వెంకటేశ్వర్లు, ఏ శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణ రావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, ఎన్జీసీ జిల్లా కోఆర్డినేటర్ పి.భాను చంద్రమూర్తి అభినందించారు.

## పత్రికా విలేకరులకు మేము అండగా ఉంటాం: శివ ప్రసాద్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండల పత్రిక విలేకరులు శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పత్రిక విలేకరులు పనిచేయాలని ఆయన అన్నారు. మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి శంకర్ బాబు, కిషోర్ బాబు, అజయ్, బడుగు నాగరాజు, సూరిబాబు, నాగుల పున్నారావు, సుబ్బయ్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుబ్రహ్మ అవార్డుకు మురళీమోహన్ ఎంపిక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూ రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న గుర్రం మురళీమోహన్ కు కాకినాడకు చెందిన చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గురుబ్రహ్మ అవార్డుకు ఎంపిక య్యారు.శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంతో మంది ఉపాధ్యా యులకు,విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో చేసిన తాను చేసిన సేవలు కు ఏ పి ఎస్ ఎస్ టి ఎఫ్ ఫోరం తరపున వరదల సందర్భంగా,లంక గ్రామాల్లో విద్యార్థిని విద్యార్థులకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లుగా ఆయన తెలియజేశారు. ఈ అవార్డును కాకినాడలోని సూర్య కళామందిర్ కల్పనా సెంటర్లో శనివారం తీసుకోవడం జరుగుతుందని మురళీమోహన్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఆరోగ్యం బాగుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు: అనగాని శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి, ఆరోగ్యం బాగుంటే జీవితంలో ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చు అని రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మల్లాది రామకృష్ణ కాంప్లెక్స్ లోని రమేష్ స్పెషాలిటీ క్లినిక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రమేష్ హాస్పిటల్స్,గుంటూరు వారు సంస్థాగత సామాజిక బాధ్యతగా ఈనెల 15వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు తెనాలి రోడ్డు లో మల్లాది రంగారావు కాంప్లెక్స్, రమేష్ స్పెషాలిటీ క్లినిక్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తు న్నారు. కావున గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యానికి సంబంధించి ఉచితంగా చేసే కొన్ని టెస్ట్ లు చేయించుకోవడ వలన ఆరోగ్యం బాగుంటుందని ఆయన తెలిపారు. తీర ప్రాంతం అయినా రేపల్లె నియోజ కవర్గం లో కూడా కొన్ని క్యాంపులు నిర్వహిస్తే మీకు కావాల్సిన సహాయ సహకారాలు మేము అందిస్తామని ఆయన తెలిపారు. ప్రజలకు మంచి సేవ చేస్తున్న రమేష్ హాస్పటల్ యాజమాన్యాని, సిబ్బందికి అభినం దనలు తెలియజేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం గురించి మరిన్ని వివరాల కోసం 82970 00474 నెంబర్ కు ఫోను చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, టిడిపి నాయకులు ఎంఆర్కే మూర్తి, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, మండవ తాతాజీ, విస్సంశెట్టి శ్రీని వాసరావు, నాగుల నరేంద్ర, గోగునేని వసుధ, యార్ల గడ్డ శంకర్రావు, కందుల వెంకటేశ్వరరావు, ఉప్పాల సాంబశివరావు, దేవగిరి రవి, రమేష్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు సాంస్కృతిక సాహిత్య క్రీడల పట్ల మక్కువ కలిగి ఉండాలి

రేపల్లే, మేజర్‌న్యూస్: విద్యార్థులు సాంస్కృతిక సాహిత్య క్రీడల పట్ల మక్కువ కలిగి తమ విద్యను సాగించాలని మౌంట్ పోర్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక మౌంట్ ఫోర్ట్ పాఠశాల 25 సంవత్సరాల రజతోత్సవాలు పురస్కరించుకొని గత రెండు రోజుల నుంచి మౌంట్ ఫోర్ట్ పాఠశాల నందు రేపల్లె మండల పరిసర ప్రాంత పాఠశాలల విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, సాహిత్య క్రీడా విభాగముల నందు పోటీలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మొట్టమొదటిగా కరస్పాండెంట్ మిత్రులకు వారి యొక్క అంచలమైన మద్దతునకు హృదయపూర్వక కృతజ్ఞతలు స్వాగతం తెలియజేసినారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విలువలు, క్రమశిక్షణ, సమగ్ర ఎదుగు దలను రూపొందించుకోటానికి ఎంతగానో ఉపయో గపడు తుంది అన్నారు. వారి యొక్క అవిశ్రాంత కృషికి అంకిత భావం కీలకమైందని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మౌం ట్ ఫోర్ట్ సిల్వర్ స్పార్క్-25 విద్యార్థుల తమ యొక్క ప్రతి భను పెంపొందించుకోవడానికి ఒక గొప్ప వేదికగా ఉంద న్నారు.



ఇక్కడ విద్యార్థులు సాంస్కృతిక, సాహిత్య క్రీడల నందు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారని తెలి పారు. అంతర్ పాఠశాలల పోటీలలో ప్రతిభ కనబర చడమే కాకుండా పట్టుదల ఉత్సాహం టీం స్పిరిట్ స్ఫూర్తితో కూడిన ఏకాగ్రత ఎవరినైనా విజేతలను చేయగలదని తెలిపారు. అనంతరం పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి, సర్టిఫికెట్, మెడల్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో పాంశాల వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి ఉపాధ్యాయులు వివి ధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కుమారస్వామిని పరామర్శించిన అనగాని శివప్రసాద్

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రజల కోసం నిరంతరం కష్టపడే వ్యక్తి పూషడుపు కుమారస్వామి అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం విజయవాడ రమేష్ హాస్పటల్ లో ఐదు రోజులు ఉండి పొన్నపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న కుమారస్వామిను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారస్వామి ఆరోగ్యం పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు రమేష్ హాస్పటల్ డాక్టర్స్ తో మంత్రి అనగాని సత్యప్రసాద్, నేను మాట్లాడటం జరిగింది. కుమారి స్వామికి ఎటువంటి ఇబ్బంది లేదు అని డాక్టర్స్ తెలిపారు. కొద్దిరోజులలోనే ప్రజల మధ్యలోకి కుమారస్వామి ఉత్సాహంగా వస్తారు అని ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో తాత ఏడుకొండలు, కేసని రామకృష్ణ, రాజశేఖర్, మండవ తాతాజీ, నాగుల పున్నారావు, నాగుల నరేంద్ర, పేరం శంకర్ బాబు, వీరంకి వెంకట శివ, దేవగిరి రవి, కాటూరి నాగేశ్వరరావు, దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల విజేతలు ప్రకటన

బాపట్ల మేజర్ న్యూస్: వికసిత్ భారత్ లో భాగంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్2047 అను అంశంపై బాపట్ల జిల్లా స్థాయిలో వ్యాసరచన వక్తృత్వము పోటీలు ఏవీవీ ఉన్నత పాఠశాల, బాపట్ల నందు నిర్వహించబడినవి.మండల స్థాయి పోటీలలో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులు ఈ పోటీలకు హాజరైనారు. వక్తృత్వ పోటీ నందు జిల్లా పరిషత్ హైస్కూల్ బూదవాడ( జే పంగులూరు మండలం )కు చెందిన జి మురళీకృష్ణ సాయిరాం ప్రథమ స్థానాన్ని, జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలికలు)కొల్లూరు కు చెందిన బి.దివ్య తేజశ్రీ ద్వితీయ స్థానాన్ని,ఏ జెడ్ పి హెచ్ ఎస్ ఉల్లిపాలెం (నగరం మండలం ) కు చెందిన జి. కవిత తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వ్యాసరచన పోటీలో ఏ జెడ్ పి హెచ్ ఎస్ ఉల్లిపాలెం (నగరంమండలం )కు చెందిన కె.లక్ష్మి సింధూర ప్రథమ స్థానాన్ని, జడ్పీహెచ్ఎస్ తిమ్మాయపాలెం పాలెం కు చెందిన ఏ తన్మయి ద్వితీయ స్థానాన్ని, నిజాంపట్నం బీసీ వెల్ఫేర్ స్కూలుకు చెందిన డి.రవి కిషోర్ తృతీయ స్థానాన్ని పొందారు. కార్యక్రమానికి బహుమతి ప్రధాన కార్యక్రమానికి బాపట్ల ఉప విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు హాజరై గెలుపొందిన విద్యార్థులను విజేతలను విద్యార్థులను అభినందించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సరస్వతి మెమోరియల్ జూనియర్ కళాశాల ఆచార్యులు ఎస్కే ఎన్ జాన్ సైదా, పి రమ్య లత,విశ్రాంత ప్రధానో పాధ్యాయులు ఐ సి హెచ్ డేనియల్ ఏవివి హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని వై సత్యవతి వ్యవహరించినారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పర్యవేక్షించినారు.



## ఒక్ఫ్ చట్ట సవరణ బిల్లు రద్దు కొరకు అర్జీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక్ఫ్ చట్ట సవరణ బిల్లు వలన ముస్లింలకు నష్టం జరుగుతుందని చందోలు, బాపట్ల ముస్లింలు తెలిపారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మను శుక్రవారం బాపట్ల టిడిపి కార్యాలయంలో బిల్లును వ్యతిరే కించడానికి గల కారణాలను వివరించారు. చట్టసభల్లో బిల్లు అమలు కాకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లాలని కోరారు. పిట్టలవాని పాలెం మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ అఫ్జల్, చం దోలు పార్టీ అధ్యక్షులు రజాక్,జావీర్ ఇ క్బాల్, ఇనాయతుల్ల బెగ్, ఫక్రుద్దిన్, షేక్ బాషా, మహమ్మద్ ఫరూక్, ముస్త జబ్బా ర్, అమిరుద్దిన్, గౌస్ బెగ్ పాల్గొన్నారు.

## 300 మందికి అన్నదానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం తెలగపాలెంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రత్యేక హారతులు, పూజలు చేశారు. ఎస్ ఐ రవీంద్ర పూజలలో పాల్గొని అన్న సంతర్పణ కార్యక్రమంను ప్రారంభించారు. సాయంత్రం ప్రత్యేక వాహనంలో వినాయకుని ఊరేగింపు నిర్వహించి మహిళలు మంగళ హారతులు ఇవ్వగా డప్పు వాయిద్యాలతో స్థానిక తుంగభద్ర కాలువలో నిమజ్జన చేశారు.ఈ కార్యక్ర మంలో చిలకల సురేంద్ర ,సోమన సురే ంద్ర ,అడపాల ఏడుకొండలు, భూదేవి గోపి ,కోట అఖిల్ ,ఆకుల సోమ శేఖర్ ,రాజా, ఉప్పే నరసింహారావు ,సో మన శ్రీనివాస బాబు,ఆకుల సాంబశివ రావు, ఆకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పోషకాహారంతో మాతృ ,శిశు మరణాలను అరికట్టవచ్చు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పోషకాహారంతోనే మాతృ,శిశు మరణాలను అరికట్టవచ్చని సీడీపీఓ లక్ష్మీపార్వతి అన్నారు. మండల కేంద్రం కర్లపాలెం దండుబాట రోడ్డులోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మసోత్సవాలు నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు.గర్భిణీలకు పోషకాహార కిట్లు ,చిన్నారులకు అన్నప్రాసన ,మాసోత్స వాల సింబల్ పోషణ ,న్యూట్రిషియన్ స్టాళ్ళను ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఎన్ లక్ష్మీపార్వతి మాట్లాడుతూ ఆకుకూరలు, గ్రుడ్డు ,పాలు,బెల్లంకు సంబంధించిన ఆహారపదార్థాలు తీసుకోవడం ద్వారా పోషకాలన్ని సక్రమంగా అందుతాయన్నారు.ఈ కార్య క్రమంలో తహశీల్దార్ వెంకటరత్నం, ఇంచార్జి ఎంపీడీఓ ఏలీషా బాబు, సూపర్వైజర్ నాగమల్లేశ్వరి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ నక్కా లలిత కుమారి ,కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు,అంగన్వాడీ కార్యకర్తలు శాంతకుమారి, వసంత ,వాణి, పద్మ ,అరుణ పాల్గొన్నారు.



# సమిష్టిగా ఒంగోలును అభివృద్ధి చేసుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

కొనుగోలు వ్యవహారంలో అక్రమాలు జరిగాయని తెలిపారు. దీనిమీద విచారణ చేసేందుకు కమిటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. తరువాత కౌన్సిల్‌లలో సభ్యులు నగరంలో పారిశుధ్యం నిర్వహణ, అందులో జరిగిన అక్రమాల మీద ప్రస్తావించారు.

పారిశుధ్య సిబ్బందిని సచివాలయాలకు అనుసంధానం చేసి అక్రమాలు జరగకుండా చూస్తామిన జనార్ధన్ హామి ఇచ్చారు. టిడిపి కార్పొరేటర్ దాచర్ల రమణయ్య, జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ పలు విషయాలను సమావేశంలో ప్రస్తావించారు. గతంలో ప్రతిపక్ష కార్పొరేటర్ల డివిజన్‌లలో అభివృద్ధిపనుల విషయంలో వివక్షత చూపించారని, ఇప్పుడైనా వివిక్షకు గురికాబడిన డివిజన్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ కోరారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే జనార్ధన్ పాత్రికేయులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో అందజేసిన 18 ఏళ్ల ఇళ్ల పట్టాలలో భారీగా అక్రమాలు జరిగాయని తెలిపారు. 60 శాతం మంది అనర్హులకు పట్టాలిచ్చారని చెప్పారు.

అనర్హులను గుర్తించి వారి పట్టాలు రద్దు చేస్తామని చెప్పారు. పోతురాజుకాలువ ఆధునీకరణ పనుల్లోనూ అక్రమాలు జరిగాయని, ఇప్పటి వరకు జరిగిన పనుల్లో అక్రమాలు గుర్తించేందుకు కమిటిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అమృత్-1 కింద రూ.163 కోట్లతో చేపట్టిన గుండ్లకమ్మ నీటి పథకం, అమృత్-2లో రూ.336కోట్లతో చేపట్టిన నీటి పథకాలను పూర్తి చేసి నగర ప్రజలకు రోజు తాగునీరు ఏకకాలంలో



ఇస్తామని చెప్పారు. రానున్న ఆరు, ఏడు నెలల్లో 40శాతం నగరానికి రోజు తాగునీరు అందిస్తామని చెప్పారు. నీటి పథకాలకు సంబందించిన పనులన్నీ పూర్తి చేసిన తరువాత ఉదయం 5గంటలనుంచి రాత్రి 9.30లోపు ఒకేరోజు నగరమంతా పగటి పూట నీళ్లు ఇస్తామని చెప్పారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఒంగోలు అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.

అగ్రహారం రైల్వే గేట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని చెప్పారు. గాంధీపార్కును అభివృద్ధి చేయాలని, అందులో చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్పొరేషన్ బిల్డింగ్ నిర్మాణానికి ఎంపీ నిధులు ఇస్తానని చెప్పారు. సంతనూలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు.

### కౌన్సిల్ సమావేశానికి వైసిపి కార్పొరేటర్లు డుమ్మా....

ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వైసిపి కార్పొరేటర్లు అంతా డుమ్మా కొట్టారు. వైసిపి నుంచి టిడిపిలో చేరిన కార్పొరేటర్లు, టిడిపి కార్పొరేటర్లు, జనసేన కార్పొరేటర్ మాత్రమే హాజరయ్యారు. వైసిపికి చెందిన మేయర్ గంగాడ సుజాతతోపాటు పలువురు వైసిపి కార్పొరేటర్లు ఇటీవల టిడిపిలో చేరారు.

ఈనేపథ్యంలో వైసిపి చేతిలో సుమారు 20మంది కార్పొరేటర్లు ఉన్నారు. వారెవ్వరూ శుక్రవారం నాటి సమావేశానికి హాజరు కాలేదు. హైదరాబాద్‌లో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో వైసిపి కార్పొరేటర్లు భేటి అయ్యారు. వైసిపి కార్పొరేటర్లు ఎవ్వరూ కార్పొరేషన్ సమావేశానికి రాకపోవడం చర్చనీయాంశం అయ్యింది.

# బాలినేని అవినీతి, అక్రమాలను ఆధారాలతో బయట పెడతా

**మీడియాతో టిడిపి నాయకులు చెంగలశెట్టి అశోక్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, వియ్యంకుడు భాస్కర్‌రెడ్డిల అవినీతి, అక్రమాలను ఆధారాలతో బయట పెడతానని తెలుగు దేశం పార్టీ నాయకులు చెంగలశెట్టి అశోక్ స్పష్టం చేశారు. శుక్రవారం ఒంగోలులోని కాపు కళ్యాణ మండలంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలినేని ఆయన వియ్యంకుడు గుండా భాస్కర్ రెడ్డి భూ కబ్జాలు విషయాలను ఆధారాలతో బట్టబయలు చేశారు. మంత్రి హోదాలో బాలినేని శ్రీనివాసరెడ్డి అవినీతి, అక్రమాలకు తెర తీశారు. వియ్యంకుడు భాస్కర్‌రెడ్డి ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేశారని ఆరోపించారు. 2008లో టంగుటూరు మండలం అనంతవరం గ్రామంలో 52.9 సెంట్లు పక్కా భూమిని భాస్కర్‌రెడ్డి ముందుగా కొను గోలు చేశారు. ఆ తర్వాత 128 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించి, అదే సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆక్రమిత భూముల పక్కా డాక్యూమెంట్స్ మా వద్ద ఉన్నాయని అశోక్ స్పష్టం చేశారు. అదే విధంగా కొత్తపట్నం వద్ద ఉన్న బంకింగ్ హాం కెనాల్ కాలువను కూడా కొంత భాగం ఆక్రమించారని ఆరోపించారు. 189.2 ఎకరాల కెనాల్ భూము లను ఆక్రమించి 2008 సంవత్సరంలోనే బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మాజీ మంత్రి బాలినేని అండదండలతో వియ్యంకుడు భాస్కర్ ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి ప్రజా ధనాన్ని లూటీ చేశారన్నారు. బాలినేని, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి, వియ్యంకుడు భాస్కర్‌రెడ్డిలు ఒంగోలు రాజకీయాలను భ్రష్టుపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రజ ధనం లూటీ చేసిన బాలినేనిని ఒంగోలు ప్రజలు క్షమించరన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడ్నీ కలిసి మాట్లాడతానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నువ్వు చేసిన భూ కబ్జాలు గురించి చెప్పడానికి వెళుతున్నావా...? అని అశోక్ ప్రశ్నించారు. ఇప్పటి కూడా బాలినేని, భాస్కర్‌రెడ్డి బాధితులు ఒంగోలులో బిక్కుబిక్కు మంటూ ఉన్నారని, ఇరువురి వలన వారికి ప్రాణ హాని ఉందని ఆరోపించారు. ఒంగోలు ప్రజల దృష్టిలో నీ రాజకీయ జీవితం సమాధి అయ్యిందన్నారు. రాజకీయాలు స్వస్తి చెప్పి ప్రశాంతం జీవితం గడపాలని సూచించారు. లేదంటే మళ్లీ రాజకీయాల్లోకి రావాలంటే ఒంగోలు ప్రజలకు క్షమాపణలు చెప్పి, చేసిన తప్పులు ఒప్పుకొని అరెస్టు కావాలని సూచిం చారు. త్వరలో బాలినేని ఇడి కేసుల్లో ఇరుక్కుబోతున్నారని హెచ్చరిం చారు. ఇకనైనా నీచ రాజకీయాలు మానుకోవాలని బాలినేనికి సూచించారు.

# బాలినేని అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరపాలి

## అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలినేనిని అధికార పార్టీలు చేర్చుకోరాదు

**జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి**



గత 5 సంవత్సరాల కాలంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన అక్రమాలకు, అవినీతికి రక్షణ కవచంగా ఉండటానికి ఆంధ్రప్రదేశ్‌లోనీ అధికార పార్టీలుగా ఉన్న తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలలోకి చేరటానికి ప్రయత్నిస్తున్నారని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలినేని అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరిలు బాలినేని శ్రీనివాసరెడ్డి గతంలో చేసిన అవినీతి అక్రమాలను దృష్టిలో ఉంచుకొని వారి వారి పార్టీలలో చేర్చుకోరాదని కోరారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి అనుచరులు భూకబ్జాలు చేస్తూ దొంగ రిజిస్ట్రేషన్‌లతో ఒంగోలు పట్టణంలో భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. వీటి పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సిట్‌ను పునరుద్ధరించి దర్యాప్తును వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.

పోతురాజు కాలువ ఆధునీకరణ కోసం టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ మధ్యలో ఆ పని నిలిపి వేసినారని, ఆ సమయంలో నిర్మించిన సైడ్ వాల్ కొద్దిపాటి వర్షానికే కూలిపోయిందని ఇందులో జరిగిన అక్రమాలలో బాలినేని పాత్ర ఉందన్నారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి బంధువు నిర్మిస్తున్న విల్లాల లెవలింగ్ కోసం అక్రమంగా కోట్లాది రూపాయల గ్రావెల్ తరలించడం, విల్లాల నిర్మాణంలో వాగు పోరంబోకును కలుపుకోవటంపై దర్యాప్తు జరగాలన్నారు. ఇసుక, మట్టి, గ్రానైట్ అక్రమాల తవ్వకాలపై భారీ ఎత్తున అవినీతి జరిగిందన్నారు.

ప్రకాశం జిల్లా అభివృద్ధి నిరోధకునిగా బాలినేని వ్యవహరించారని అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా పేకాట, బెట్టింగ్ లాంటి వ్యసనాలకులోనై రాజకీయాలను బ్రష్టు పట్టించారన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ నేటికీ పూర్తి కాలేదని గుండ్లకమ్మ ప్రాజెక్టులో గేట్లు కొట్టుకుపోతే వాటిని సైతం పునరుద్ధరించలేదన్నారు. ఎలాంటి వ్యాపారాలు పరిశ్రమలు నిర్వహించకుండా వందలాది కోట్ల రూపాయలు రాజకీయాల్లో ఎలా సంపాదించారో బాలినేని బహిర్గతం చేయాలన్నారు. బహిరంగంగా పేకాట ఆడుతానని, బెట్టింగ్‌లు పెడతానని, రాజకీయ అవినీతికి పాల్పడుతున్నానని ప్రకటించిన బాలినేని శ్రీనివాస్ రెడ్డిని ఏ రాజకీయ పార్టీ చేర్చుకోరాదని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వరద బాధితులకు సర్పంచ్‌లు దాతృత్వం

(మొదటిపేజీ తరువాయి)

బిజెపి నాయకులు, రాత్రనకా పగలనకా బెజవాడలో పడ్డ కష్టం మీరంతా చూస్తున్నారు. కూటమి ప్రభుత్వాన్ని ఆదరించండి అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేద్దాం, దర్శి నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి వైపు నడిపిద్దాం. మీ అందరి సహకారాన్ని మరొక్కసారి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. జముకులదిన్నె సర్పంచ్ మర్రి సత్యన్నారాయణ రూ.30 వేలు, కొత్తపల్లి సర్పంచ్ బట్టు రాము యాదవ్ రూ.10 వేలు, బండి వెలిగండ్ల సర్పంచ్ కుమారుడు వర్నే కాశీ రూ.10 వేలు, రాజంపల్లి సర్పంచ్ కుమారుడు వనం విజయ్ రూ.10 వేలు, మారెడ్డిపల్లి సర్పంచ్ జడల పెద్దన్న రూ.10వేలు, వెంకటాచలంపల్లి సర్పంచ్ అంకాల శ్రీను రూ.5 వేలు, బొట్లపాలెం సర్పంచ్ యలమంద రూ.5 వేలు, వెంకటాపురం సర్పంచ్ ఆరేటి శ్రీను రూ.5 వేలు, దేవవరం సర్పంచ్ కొర్నెలు రూ.5 వేలు, మరికొందరు సర్పంచ్‌లు రూ.10వేలును డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని కలసి వరద బాధితులకు సాయం అందచేశారు.

# వరద నష్టం పై ఇంటింటి సర్వే

(మొదటిపేజీ తరువాయి)

గంటకు ఎన్ని గృహాలు సర్వే పూర్తయ్యాయో వివరాలు పంపాలని ఆదేశించారు. సచివాలయాల లోని 11 మంది సిబ్బంది మొత్తం సర్వే పనుల్లో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వీక్షణ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


**మునిసిపల్ పరిపాలనా విభాగము**

**ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు**

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.

100/2024-25 నుండి 101/2024-25 వరకు — తేది : 13-09-2024

1. మొత్తం పనుల సంఖ్య : 2
2. మొత్తం పనుల అంచనా విలువ : రూ. 6.90 లక్షలు
3. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది : 14-09-2024 సాయంత్రం 4.00 గం. నుండి
4. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది : 21-09-2024 సాయంత్రం 4.00 గం. వరకు
5. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము : 21-09-2024 సాయంత్రం 4.15 గం.ల వరకు
6. ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము : 21-09-2024 సాయంత్రం 4.30 గం.లకు

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా

www.eprocurement.gov.in

వివరములకు : 98499 08065

సం// కమీషనర్

ఒంగోలు నగరపాలక సంస్థ

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు తో కలిసి విజయవాడలోని సింగ్ నగర్ లో పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాలు అయిన పలు డివిజన్లలోని సుమారు 3,500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కుమారుడు విష్ణుశ్ రెడ్డి బాధితుల కోసం పంపిన నిత్యవసర సరుకులు అందజేశారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు విజయవాడను ముంచెత్తాయి. ఇంత విపత్తు సంభవించినప్పటికీ చంద్రబాబు నాయుడు ముందు చూపుతో సమర్ధవంతంగా ఎదుర్కొన్నాము. సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టరేట్ లో ఉంటూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ బాధితులకు అండగా నిలిచారు. వరదలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. ఇందుకు సంబంధించి వరద నష్టం అంచనాకు కూడా ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అంచనాలు పూర్తి కాగానే పరిహారం అందిస్తామని అన్నారు. వరద బాధితు లకు సాయంగా కందుల విష్ణుశ్ రెడ్డి నిత్యవసర సరుకు లను పంపిణీకి ముందుకు రావడంపై మంత్రి అభినందించారు.

## చేనేత కార్మికుల సంక్షేమంపై చంద్రబాబు, లోకేష్‌ల చిత్తశుద్ధికి నిదర్శనం



రేపల్లే, మేజర్‌న్యూస్: చేనేత కార్మికుల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర మంత్రి వర్యులు లోకేష్ కి,రెవిన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ చేనేత మంత్రి వర్యులు సవిత కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఏపి రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జి.వి.నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి చేనేత కుటుంబానికి ఆరోగ్య భీమా కు ?2,100 ప్రీమియం చెల్లించేందుకు, రాష్ట్రంలోని 1,22,864 చేనేత కుటుంబాలకు 25.76 కోట్లు చెల్లించేందుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ నిర్ణయించడం చేనేతలపై వారికున్న నిబద్ధత తెలియజేస్తోందని తెలిపారు.పది వేల రూపాయల ఓపి వైద్యం చేయించుకొనుటకు కుటుంబం లో భార్య భర్త ఇద్దరు పిల్లల కు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. చేనేత ప్రజల సంక్షేమం కోరే ఒక దార్శనికుడు చంద్ర్‌బాబు, దీక్షాదక్షుడు లోకేష్ సారథ్యం లో నేడు చేనేత లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెలుచున్న కూటమి ప్రభుత్వానికి అభినం దనలు తెలిపారు.ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు నేడు ఆరోగ్య భీమాను అమలు చేయడం పట్ల రాష్ట్రంలోని చేనేత ల్లో హర్షం వ్యక్తమవు తోందని కూటమి ప్రభుత్వానికి జి. వి. కృతజ్ఞతలు తెలిపారు.

# జవాబుదారీతనంతో ప్రజలకు సేవలు అందించాలి

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం లో అధికారులు ఎవరైనా ప్రజలకు పారదర్శకత పాలన అందించాలని వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.శుక్రవారంతో ప్రభుత్వ ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.నాలుగు పర్యాయాలుగా నియోజకవర్గంలో వివిధ పార్టీలను గెలిపించిన ప్రజలు తాను పోటీ చేసిన సమయంలో అఖండ మెజార్టీతో గెలిపించిన బాపట్ల నియోజకవర్గ ఓటర్లకు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంలో ప్రజలకు సేవలు అందించడంతోపాటు,అధిక వర్షాలతో విజయవాడ ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాలు మునిగిపోయి ప్రజలు అల్లాడి పోయిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో వరద బాధితులకు పార్టీ నాయకులు మంత్రులు, ఎమ్మెల్యే లు, వివిధ సంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు సేవ చేయడం చాలా సంతోషన్ని కలిగిస్తుందని అన్నారు. వారంలో ఆరు రోజులు నియోజవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండడంతో పాటు వార్డులలో గ్రామాలలో పర్యటన చేసి స్వయంగా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానన్నారు. సోమవారం, మంగళవారం బాపట్ల ప్రధాన తెదేపా కార్యాలయంలో ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకు అందుబాటులో ఉండి ప్రజల అర్జీలను స్వీకరిస్తానని, బుధవారం బాపట్ల రూరల్ పార్టీ నాయకులతో పార్టీ కార్యాలయంలో ఉండడంతో పాటు, గురువారం కర్లపాలెం పార్టీ కార్యాలయంలో, శుక్రవారం పిట్టలవానిపాలెం పార్టీ కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. బ్యూటీ బాపట్ల నియోజకవర్గంగా తయారు చేసి ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలనే ఆలోచన విధానంతో ముందుకు వెళుతున్నానని, ఆర్టీసీ, బాపట్ల ఏరియా వైద్యశాల వివిధ ప్రభుత్వ శాఖలలో త్వరలోనే సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ అధికారుల ద్వారా ఉత్తమమైన సేవలను ప్రజలకు అందిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో రహదారుల మరమ్మత్తులు చేయిస్తానని ఇప్పటికే మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు త్వరలో మరమత్తులకు నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా, త్రవ్వకాలు పూర్తిస్థాయిలో అరికట్టాలి: ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ శుక్రవారం చీరాల మండలంలోని విజయ లక్ష్మి పురం గ్రామ పరిధిలో ఇసుక అక్రమ త్రవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. ఇసుక అక్రమ త్రవ్వకాలను అడ్డుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులకు పలు సూచనలు చేసినారు.ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పి విఠలేశ్వర్, చీరాల డిఎస్పి పి.జగదీష్ నాయక్, చీరాల రూరల్ సిఐ సత్యనారాయణ, చీరాల ఎమ్మార్వో గోపి కృష్ణ, నీటిపారుదల శాఖ ఏ.ఇ పురుషోత్తం, సెబ్ సిఐ కర్ణ, చీరాల రూరల్ ఎస్సై శివకుమార్ లతో చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయలక్ష్మి పురం గ్రామ పరిధిలోని స్ట్రైట్ కట్ కాలువ, మోడల్ స్కూల్ దగ్గరలో ఇటీవల అక్రమ ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు.రెవెన్యూ, పోలీస్, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిస్థాయిలో కట్టడి చెయ్యాలని ఆదేశించారు. అక్రమ రవాణా జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో పటిష్ట నిఘా ఉంచాలని,24/7 పోలీస్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ సిబ్బంది సంయుక్తంగా గస్తీ నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఇసుక తవ్వకాలు జరిపిన వారిపై, ఇసుక అక్రమరవాణాకు పాల్పడిన వారిపై నిఘా ఉంచాలన్నారు.ఎక్కడైనా ఎవరైనా ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం తెలిసిన యెడల వెంటనే రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని ఆ ప్రదేశానికి తక్షణం చెరుకోవాలన్నారు. అక్రమ తవ్వకాలు రవాణాకు పాల్పడుతున్న వారిపై నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## వందే భారత్ రైలు బాపట్లలో హాల్టింగ్ ఇవ్వండి: ఎంపీ కృష్ణ ప్రసాద్




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ ప్రజల సౌకర్యార్థం సికింద్రాబాద్ నుండి తిరుపతి వెళ్లే వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు బాపట్ల లో స్టాప్ ఇవ్వాలని ఢిల్లీలో రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్ ని కలిసి విన్నవించిన్నట్టు బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. గురువారం ఈ మేరకు చైర్మన్ కి వినతిపత్రం అందజేసి వీలైనంత త్వరగా తగు చర్యలు తీసుకో వాలని కోరారు. బాపట్ల కేవలం జిల్లా కేంద్రం మాత్రమే కాదు పార్లమెంటు నియోజకవర్గం కేంద్రం కూడా, బాపట్ల లో వందే భరత్ ఎక్సప్రెస్ రైలు స్టాప్ ఇవ్వటం వలన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఉద్యోగులకు, చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారికీ మరియు తిరుమల దర్శనం కి వెళ్లే భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని వివరించటం జరిగింది.

## అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి ఎల్‌ఓసి అందజేత



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ మండలం చాట్రగడ్డ గ్రామానికి చెందిన వుయ్యూరు వెంకట నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడు తున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ ఉయ్యూరు గంగాధర రావు నాయకులు వాకా శ్రీనివాసరావు జొన్న వాసు జొన్న రామస్వామి మోర్ల అంజయ్యలు రాష్ట్ర మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ దృష్టి కి తీసుకురాగా వెంటనే బాధితుల కుటుంబ పరిస్థితి ని అర్థం చేసు కున్న మంత్రి అనగాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి కి తీసుకువెళ్లి వైద్య ఖర్చులు కొరకు అవసరమగు 17,00,000 సీఎం సహాయనిధిని మం జూరు చేయించారు. వైద్యానికి సంబంధించిన ఎల్.ఓ.సి.పత్రాన్ని శుక్రవారం మంత్రి అనగాని సోదరులు అనగాని శివప్రసాద్ బాధితులకు అందచేశారు.

## ఘనంగా హిందీ దివస్ వేడుకలు



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సూసన్నకుమార్, హిందీ ఉపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ హిందీ భాషా దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14 జరుపుకుంటామని భారత జాతీయ ఉద్యమంలో అఖిలభారతాన్ని జాగృతం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాషా ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం ఎనిమిదవ షెడ్యూల్లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారని అన్నారు. జాతీయ భాష హిందీ ప్రాధాన్యతను గుర్తించి చక్కగా నేర్చుకొని జాతీయ భావాలు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు హిందీ భాష గొప్పతనాన్ని వివరిస్తూ సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, ఉపాధ్యా యినీలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ వ్రతంలో ముక్కు నర్సారెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: హనుమంతు నిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి కనిగిరి లోని నివాసం నందు సత్యనారాయణ స్వామి వారి వ్రతం పూజా కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి తండ్రి ముక్కు నరసారెడ్డి, కనిగిరి టీడీపీ నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మాజీ శివాలయం చైర్మన్ మనవడు పుట్టినరోజు వేడుకలు





పాదిలి, మేజర్‌న్యూస్: మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగే శ్వరావు ఆయన మనవడు వెంకట నాగ వర్ధన్ రెండో సంవత్సరం జన్మ దిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి ఆయన నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు తెలిపారు ఆయన కుమారుడు మణికంఠ భవాని లలిత కుమారి కుటుంబ సభ్యులు జన్మదిన వేడు కల్లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎర్రం రెడ్డి వెంకటేష్ రెడ్డి తానికొండ వెంకటరావు తలమల్ల వెంకటరావు తలమల్ల సుబ్బా రావు కల్లూరు సోమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ శ్యామల మల్లికార్జున గెద్దనపూడి బ్రహ్మం ముని శీను తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషం

## గణనాధుని పూజలో గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: వైకాపా చేస్తున్న రాజకీయ కుట్రలు నుండి రాష్ట్రాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని, ప్రజలు కోసం నిరంతరం పని చేసే ప్రభుత్వం టిడిపినేనని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గణనాధుని ఉత్సవాల సందర్భంగా నాయుడు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పుచ్చల మెట్టలో శుక్రవారం ఏర్పాటుచేసిన గణేశుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు లలిత్ సాగర్‌లు పాల్గొన్నారు. గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ వైసిపి రాజకీయ కుట్రల నుండి రాష్ట్రాన్ని కాపాడాలని మనసారా దేవుని కోరుకుంటున్నానన్నారు. వంద రోజులు పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు సంక్షేమం వైపు పరుగులు తీస్తుందని, బెజవాడ తుఫాను వంటి విపత్తులో ప్రజా నాయకుడిగా మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, 10 రోజులు కలెక్టరేట్‌లో ఉండి సాధారణ స్థితికి తీసుకు రాగలిగిన మహా నాయకుడు అని కొనియాడారు. పాలనంటే కార్యాలయాలలో ఉండడం కాదని, ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలు తీర్చడమే నిజమైన నాయకుని లక్షణం అని నిరూపించిన నేత మన చంద్రబాబు నాయుడు అన్నారు. అదేవిధంగా మన ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి యువతకు స్ఫూర్తి ప్రదాత లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రంగా పరుగులు తీస్తుందన్నారు. అదే స్ఫూర్తితో దర్శి పట్టణంలో తుఫాను బాధితులను ఆదుకునేందుకు మన కూటమి నేతలతో పాటు వ్యాపార వర్గాలు ముందుకు వచ్చి 37 లక్షల రూపాయలు విరాళంగా అందజేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. మన ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు దాతృత్వం ప్రదర్శించడం అభినందనీయమన్నారు. మీ స్ఫూర్తితో తాను కూడా వ్యక్తిగతంగా 10 లక్షల రూపాయలు మన ముఖ్యమంత్రి కి అందజేయడం జరిగిందని, ఈ సందర్భంగా తెలిపారు. ఇదే స్ఫూర్తితో దర్శి అభివృద్ధికి అందరూ సహకరించి ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఈ నెల 18వ తేదీ దర్శి ప్రాంతంలో నిరుద్యోగ సమస్యకు తొలి అడుగు పడబోతుందని, నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, అధికార యంత్రాంగాన్ని మన కూటమి నేతలు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అభివృద్ధి కోసం ప్రజా సహకారాన్ని కోరుతున్నానని మరొక్కసారి డాక్టర్ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, 19 వార్డు కౌన్సిలర్ దారం నాగవేణి సుబ్బారావు, పుచ్చల మెట్ట నాయుడు యూత్ తోపాటు టిడిపి, బి.జె.పి, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి అపూర్వ స్వాగతం పలికారు.

# వరద ముంపు ప్రాంతాల్లో ఇంటూరి విస్తృత పర్యటన

## వరద బాధితుల నుండి ప్రశంసలు



కందుకూరు, మేజర్‌న్యూస్: విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో గత ఐదు రోజులుగా వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు ఆ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు ఏర్పడేంత వరకు రాత్రింబవళ్లు శ్రమించిన తీరు పట్ల వరద బాధితుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా ప్రతి బాధితుడికి నిత్యవసర వస్తువులు అందేలా చూడడం, ఇళ్లల్లో బురద క్లీనింగ్, రోడ్లు కాలువలపై శానిటేషన్ కార్య క్రమాలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు దగ్గరుండి పర్యవేక్షించారు. మురికినీరు, బురద పూర్తిగా తొలగి పోయేంత వరకు అక్కడే ఉండి, బాధితులకు అన్ని విధాలా తోడుగా నిలబడ్డారు. ప్రధానంగా అక్కడ ఉన్న పరిస్థితుల దృష్ట్యా,ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రతి ఇంటికి మందులతో కూడిన కిట్లు, సురక్షిత త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి ఇంటికి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులతో కలిసి, క్షేత్రస్థాయిలో తిరుగుతూ బాధితులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకున్నారు. అధికారులు, స్థానిక ప్రజా ప్రతి నిధులు, స్వచ్ఛంద సంస్థలు, వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించిన పనులను సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ పెద్దల నుంచి ప్రశంసలు పొందారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు బాగా పనిచేశారంటూ నాగేశ్వరరావును మెచ్చుకున్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: వైద్యులు అందుబాటులో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం సందర్శించారు. వైద్యశాలలో అందుతున్న సేవల గురించి రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షలు, పరికరాల పనితీరు పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వైద్యశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించి వైద్యశాలకు అవసరమగు నిధులకు సంభందించి సంభందిత అధికారులతో మాట్లాడారు, అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.



## వరద బాధితులకు రామకూరు గ్రామస్తుల ఆర్థిక సహాయం

పంగులూరు, మేజర్ న్యూస్: విజయవాడ వరద బాధితులకు సహాయం అందించేందుకు దాతృత్వం తో పలువురు ముందుకు వచ్చి విరాళాలు అందించడం అభినందనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.వరద బాధితులకు అండగా నిలిచేందుకు మండలంలోని రామకూరు గ్రామస్థులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ముందుకు వచ్చారు. గ్రామ ఉప సర్పంచ్ పెడవల్లి అశోక్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కు కలిసి లక్ష డెబ్బై వేల రూపాయిలను చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేశారు. కష్టకాలంలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు రామకూరు ప్రజలు ముందుకు రావడం పై మంత్రి గొట్టిపాటి హర్షం వ్యక్తం చేశారు.



## సీఎం సహాయనిధికి రూ.20 వేలు విరాళం

కనిగిరి, మేజర్‌న్యూస్: వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి ఎపిసీపిడిసిఎల్ కాంట్రాక్టర్ షేక్ ముస్తాక్ 20 వేలు విరాళాన్ని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన ముస్తాక్‌ను ఎమ్మెల్యే అభినందించారు. వరద బాధితులను ఆదుకొనేందుకు దాతలు మానవత్వంతో ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ తదితరులు ఉన్నారు.



## వరద బాధితులకు గ్రానైట్ ఫ్యాక్టరీస్ అసోసియేషన్ విరాళాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితులకు సహాయంగా పలు గ్రానైట్ ఫ్యాక్టరీ అసోసియేషన్ వాళ్ళు విరాళాలు చీమకుర్తి ఫ్యాక్టరీస్ అసోసియేషన్ రూ.లక్ష, కంభంపాడు ఫ్యాక్టరీస్ అసోసియేషన్ రూ.లక్ష, బూదవాడ ఫ్యాక్టరీస్ అసోసియేషన్ లక్ష రూపాయలు విరాళం అందజేశారు. విరాళాలు అందచేసిన వారికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ అభినందనలు తెలిపారు.

## నేడే నాటక ప్రదర్శనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 86వ నెల కార్యక్రమాలు ఈనెల 14వ తేది రెండవ శనివారం సా.6గంల నుండి ఎన్టీఆర్ కళాక్షేత్రం ఒంగోలు నందు నర్తన శాల (కీచక వధ) పౌరాణిక నాటకంలోని దృశ్యం, శ్రీకృష్ణ మందిరం పౌరాణిక నాటకంలోని ఒక దృశ్యం, అలాగే నర్తనశాల (కీచక వధ) పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.



## గణేష్ పూజలో గొట్టిపాటి లక్ష్మీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దుకూరపాడు గ్రామం, చింతలపాలెంలో చౌదరి యూత్ అధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని దర్శి టిడిపి ఇంచార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని సాదరంగా స్వాగతం పలికారు.



## అంగవైకల్యం కార్యకర్తను పరామర్శించిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పుచ్చలమెట్టలో అంగవైకల్యంతో బాధపడుతున్న పార్టీ కార్యకర్త బాలాజీని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బాలాజీకి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఆమె వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నల్లారి జన్మదిన వేడుకలలో బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, ఓబీసి జిల్లా కార్య వర్గ సభ్యులు వీర చక్రం, టౌన్ జనరల్ సెక్రటరీ రామ కృష్ణ, బీజేపీ నాయకులు బీజేపీ నాయకులు డి.చిన్న మస్తాన్, గురు భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోటరీ ఆధ్వర్యంలో 430,431వ రక్తదానాలు

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి పట్టణానికి చెంది రక్త హీనతతో బాధ పడుతున్న ఒబ్బినీడి వెంకాయమ్మ, చాటకొండ మధుసూధనరావులకు, రక్తం అత్యవసర ముగా ఎక్కించ వలసి రావటంతో, వైద్యుల సూచన మేరకు వారి బంధువులు రోటరీ కార్యదర్శి, రక్త దానవిభాగ డైరెక్టర్ చుండూరి మురళీసుధాకరరావుని సంప్రదించారు.ఆమేరకు అద్దంకికి చెందిన దర్శి గోరంట్ల అచయ్య, డ్రై ఫ్రూట్స్ వ్యాపారి దివ్వెల వీర వెంకట సత్యనారాయణ లను ప్రోత్సహించి వారిచేత రక్తదానం చేయించారు.వీటితో మురళి సుధాకరరావు ప్రోత్సహించిన 430, 431వ రక్త దానాల సంఖ్య 430,431 కి చేరాయి. మురళి సుధాకరరావుని, రక్త దాతలను, రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు అభినందించారు.



## కామ్రేడ్ సీతారాం ఏచూరికి సిపియం నేతలు నివాళి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్లో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం మండల నాయకులు కిలారి. పెద్దబ్బాయి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏచూరి ఉన్నత కుటుంబంలో జన్మించిన కార్మిక సిద్ధాంతం వైపు ఆకర్షితులై 1975లో మార్క్సిస్టు పార్టీలో చేరి తన తుది శ్వాస విడిచే వరకు నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన లేని లోటు కమ్యూనిస్టు ఉద్యమానికి దేశంలో పోరాడే శక్తులకు, అభ్యుదయ, లౌకిక వాదులకు తీరని లోటు అని అన్నారు. ఆయనకి నివాళి అర్పించడం అంటే ఆశయాలను ముందుకు కొనసాగించడమే అన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బంకా సుబ్బారావు, నాయకులు కోదాటి కోటేశ్వరరావు, కె.హనుమంతరావు, టి.ప్రభుదాసు, కె.జయరాం, పి. శ్రీమన్నారాయణ, ఏ.భగత్ సింగ్, టి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యల పై ప్రభుత్వాలు దృష్టి సారించాలి



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన కొనకనమిట్ల ఎస్సీ కాలనీలో జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కూడా దళితులు అట్టడుగు స్థాయిలోనే ఉన్నారని వారికి కావాల్సిన అవసరాలను తీర్చడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ఎస్సీ కులాలకు అన్యాయం చేస్తున్నారని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నేడు ఎస్సీల పైన ఆంధ్ర రాష్ట్రంలో దాడులు జరిగితే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిస్తున్నారని ఇది ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కుట్రని తెలిపారు, ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని అప్పుడే ఆ వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. దళిత కాలనీలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి నివాస స్థలాలు తో పాటు గృహాలను కూడా నిర్మించి ఇవ్వాలని కాలనీలలో మంచినీటి వసతిని ఏర్పాటుచేసి వారి అవసరాలను తీర్చాలని కోరారు అన్ని వర్గాలతో సమాన అవకాశాలను ప్రభుత్వాలు కల్పించాలని సూచించారు. ఈ క్రమంలో గ్రామాల్లో నేటికీ కొన్ని ప్రాంతాల్లో కుల వివక్షత వేళ్ళ నిన్నుకొనిపోయిందని, వీటిని రూపు మాపాల్సిన అవసరం ఉందని, అనంతరం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కా ర్యక్రమంలో కొండయ్య ,పిచ్చయ్య, పట్రా కాంతారావు, పట్రా కొండయ్య, పట్రా సురేష్, బాబురావు, పట్రా సుధా, కోటిపాగు కోటేష్,తదితరులు పాల్గొన్నారు.

## గణేశుని లడ్డును రూ.1.10 లక్షలకు దక్కించుకున్న 'శీలం'





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః గణేష్ నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా చీమకుర్తి పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీ భవనాఋషి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశుని లడ్డును వేలం పాట నిర్వహించగా 1 లక్ష 10 వేల 116 రూపాయలకు భక్తుడు చీమకుర్తి చేనేత సొసైటీ మాజీ అధ్యక్షులు శీలం ఆంజనేయులు పేరుమీద ఆయన తనయుడు శీలం కాటమ రాజారావు (రాజా టీ షాపు అధినేత) దక్కించుకున్నారు. గణేశుని లడ్డును కైవసం చేసుకున్న భక్తుడు శీలం కాటమ రాజారావు, ధర్మపత్ని తులసి ని మేళ తాళాలతో ఊరేగింపుగా ఇంటి వరకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ వేలం పాటలో గణేశుని లడ్డును దక్కించుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ ఊరేగింపులో మార్కండేయ సంఘం అధ్యక్షుడు పుత్తూరు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కోట శ్రీనివాసరావు, చింతలపూడి అఖిల్ రాహుల్, పోకూరి రేవంత్, నూకల శివ, దొంతు గౌతమ్, అవ్వారి వినయ్ కుమార్, పర్వతం సాయి సిద్దార్థ, గోపవరపు నారాయణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యంసాగుపంటలను పరిశీలించిన గుజరాత్ రైతు బృందం



కొనకనమిట్ల, మేజర్ న్యూస్ : మండలంలోని పెదారికట్లలో ప్రకృతి వ్యవ సాయం ద్వారా సాగు చేసిన పంటలు, పండ్ల తోటలను గుజరాత్ రాష్ట్రానికి చెందిన 8 మంది రైతు బృందం, 8 మంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శుక్రవారం పరిశీలించింది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిని ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన పొలాలను సందర్శించడానికి వచ్చారు. మహిళా రైతు గుళ్ళాపల్లి సుజాత 40 ఎకరాల పొలం లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. అందులో కంది పంటలో జొన్న, సజ్జ లో మినుములు, పెసర అంతర పంటలు వేశారు. 5 ఎకరాలల్లో మామిడి పంటను 7 వెరైటీస్ వెయ్యడం జరిగింది. బంగినపల్లి,. దాసేరి,కేసరి, హిమామ్ పసంద్, ఆల్ఫాన్స్, రాయల్ స్పెషల్ వంటి ఏడు రకాలు వేశారు.ఉసిరి, సపోటా, శ్రీఘందం, ఘంధం, ఎర్రచందనం, అరటి, శీతాఫలం, నిమ్మ, దానిమ్మా, మిరప, పసుపు మరియు కూరగాయలు, ఆకు కూరలు పలు పంటలు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల ద్వారా సాగు చేశారు.వచ్చిన గుజరాత్ బృందం సభ్యులు సుజాత అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వేసవిలో 30 రకాల విత్తనాలతో నవధాన్యాలు సాగు చెయ్యడం, ద్రావజీవామృతం వాడడం వలన భూమి సారవంతంగా మారింది అంతేకాకుండా పురుగులు తెగుళ్ల ఆశించవు అని ఆమె వివరించారు. పంటలను గుజరాత్ టీమ్ పరిశీలించడం జరిగింది .ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ప్రసన్న రంగ లక్ష్మి , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## మహాగణపతికి బిజెపి నాయకుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని సందుగడ్డ (పులిగడ్డ)లో ఏర్పాటు చేసిన మహాగణపతికి శుక్రవారం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్లవెంకటసత్యం పలువురు నాయకులు పూజలుచేశారు. ఈ సందర్భంగా పంచదేవతల ముఖాకృతి గల గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గణేష్ ఉత్సవ విగ్రహకమిటీ వారు నిర్వహించిన మహ అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలతోపాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు రూ.50 వేలు విరాళం

**– ఎమ్మెల్యేకు అందించిన శ్రీ సియం ఫ్యాక్టరీ ఓనర్స్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః వరద బాధితులకు 50 వేల రూపాయల విరాళాన్ని శ్రీ సియం ఫ్యాక్టరీ ఓనర్స్ శుక్రవారం సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్‌కు ఆయన చాంబర్‌లో రూ.50 వేలును అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సియం ఫ్యాక్టరీ ఓనర్స్ పి.సురేష్, మందా రామారావు, కె.ఫణీంద్ర, గీత శ్రీను, వెంగమాంబ కృష్ణ, ప్రసాదు, గోవిందు తదితరులు ఉన్నారు.



## సిపిఎం నేత సీతారాం ఏచూరికి నివాళి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ పార్టీ నాయకులు పంట ఏడుకొండలు అధ్యక్షతన శుక్రవారం వేంపాడు గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎంలో చేరిన ఏచూరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను చేసిన నేత అని కొనియాడారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు. అంతర్జాతీయంగా మేధావిగా పేరు గాంచిన గొప్ప నేత అని కొనియాడారు. ఏచూరి ఆశయాల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగించాలని బోడపాటి హనుమంతరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్యం, మీరావలి, అంజయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను, రామాంజనేయులు, మదన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనును పరామర్శించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులో అరవింద్ హాస్పిటల్‌లో అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతున్న గుమ్మలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మొలకలపల్లి శ్రీనివాసరావును సంతనూతలపాడు నియోజవర్గ శాసనసభ్యులు బిఎన్ విజయ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, బోడపాటి చంద్రశేఖర్, బొడ్డపాటి వెంకటరమణరావు తదితరులు పరామర్శించారు.

## వ్యక్తిగత దూషణపై కేసు నమోదు

**- యస్ఐ ప్రేమ్ కుమార్**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని వ్యక్తిగతదూషణ చేసి దుర్భాషలాడినందుకు ప్రత్యర్థి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.ప్రేమ్ కుమార్ తెలిపారు.వివరాలకు మండలంలోని అంబవరంకొత్తపల్లి గ్రామానికి చెందిన ముప్పాళ్ల వెంకటనరసయ్య అలియాస్ విక్రమ్ అనేవ్యక్తిని అదే గ్రామానికి చెందిన షేక్ నాగూర్ వలి అనేఅతను గురువారం మద్యంసేవించి తాగిన మత్తులో విక్రమ్‌ను నానా దుర్భాషలాడి ఘర్షణ పడినట్లు ఫిర్యాదు దారుడు ముప్పాళ్ల వెంకటనరసయ్య అలియాస్ విక్రమ్ ఫిర్యాదు మేరకు నాగూర్ వలి మీద కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు యస్ఐ ప్రేమ్ కుమార్ తెలిపారు.



## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని శు క్రవారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొత్తపల్లె శ్రీనివాసులు, నంది శ్రీను, శ్రీనివాస చౌదరి, భరత్ తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం ఈనెల 16న ఓజోన్ దినోత్సవం నిర్వహించాలన్నారు. ఓజోన్ పార అంతరించడం వలన మానవాళికి ముప్పు పొంచి ఉంది అని తెలియజేశారు. ఓజోన్ పొరను మనం రక్షించుకోవాలంటే తప్పనిసరిగా అడవుల నరికివేతను అరికట్టాలి, మొక్కలను పెంచాలి, యంత్రాల నుంచి వినాశకరా వాయువులను విడుదల చేస్తున్న పరిశ్రమలు రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే.విజయబాబు, డాక్టర్ ఎన్. శ్రీనివాసచార్యులు, ఎస్‌కె అక్రమ్, జి.రమేష్, అతిథి ఆధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఘనంగా జాతీయ హిందీ భాషాదినోత్స వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: 'జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని' పురస్కరించుకొని మండలంలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శు క్రవారం హిందీ భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం.శేఖర రావు మాట్లాడుతూ హిందీ భాష గొప్పతనాన్ని, హిందీభాష దినోత్సవ ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. హిందీ ఉపాధ్యాయులు శంఖం లలిత పరమేశ్వరి, బుద్ధి ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ హిందీ భాష నేడు అంతర్జాతీయ భాషాగా, జీవనోపాధి పొందుతున్న భాషగా ముందంజలో ఉన్నదని, హిందీ భాషను ప్రతి ఒక్కరూ ఇష్టపడి నేర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రాచీన హిందీ కవయిత్రి మీరాబాయి వేషధారణలో పదోతరగతి విద్యార్థిని రొండ సంజన అలరించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన కొండ మంజులూరు విద్యార్థి



పంగులూరు, మేజర్ న్యూస్: జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలో కొండ మంజులూరుకు చెందిన పంచుమర్తి భవ్య ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయిలో ప్రతిష్ట గడించిందని కొండ మంజులూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ "పర్యావరణ ,అటవీ మరియు వాతావరణ మార్పులు" శాఖ వారు "మోంట్రియల్ ప్రోటోకాల్ అడ్వాన్సింగ్ క్లైమేట్ యాక్షన్" అను అంశం పై జాతీయస్థాయిలో ఆగస్టు నెలలో నిర్వహించిన పోటీలకు సంబంధించిన ఫలితాలను నేడు న్యూఢిల్లీలోని పర్యావరణ మంత్రిత్వ శాఖ వారు భారతీ భ వన్ లోజరిగిన కార్యక్రమంలో ప్రకటించారు .ఈ పోటీలలో బాపట్ల జిల్లా జే పంగులూరు మండలం కొండ మంజులూరు , శ్రీ రావుల జానకి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పదవ తరగతి విద్యార్థిని పంచుమర్తి భవ్య శ్రీ ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఇమ్మడిశెట్టి అనిత తెలిపారు .ఈ విద్యార్థినికి తర్ఫీదు ఇచ్చి పాఠశాల పేరు ప్రతిష్టలను జాతీయస్థాయిలో ఇమిడింప చేసిన చిత్రలేఖను ఉపాధ్యాయుడు తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు ను, మార్గదర్శకత్వం వహించిన పాఠశాల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల సమిష్టి కృషిని ప్రధానోపాధ్యాయురాలు , పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గోలి సంధ్య, గ్రామ పెద్దలు చింతల మహాదేవుడు , పలువురు గ్రామస్తులు అభినందించారు .ఈ విజయాన్ని పురస్కరించుకొని పంగులూరు మండల విద్యాశాఖ ఔన్నత్యాన్ని పెంపొందించడంలో కృషిచేసిన విద్యార్థిని పంచుమర్తి భవ్యశ్రీ ని,పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనితని , పాఠశాల సిబ్బందిని జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రావు , జిల్లా సైన్స్ అధికారి సాదిక్ అభినందనలు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారులు కె నాగభూషణం , జి వీరాంజనేయులు అభినందనలు తెలియజేశారు.

## నూతన కార్యాలయ భవనం ప్రారంభోత్సవం



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఫారెస్ట్ కాంప్లెక్స్ ఆవరణలో అటవీ క్షేత్రాధికారి, కొర్రప్రోలు వారి నూతన కార్యాలయ భవనాన్ని శ్రీయుత విగ్నేష్ అప్పావ్ (డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం) వారి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగినది. సొంత ఇంటి మాదిరిగా ప్రతి విషయంలో చొరవ తీసుకొని సరైన ప్రమాణాలతో భవన నిర్మాణానికి కృషి చేసినందుకు ఎఫ్ఆర్వో ప్రసన్న జ్యోతి, ఎఫ్ఎస్ఓ అన్వర్ బాషా, ఎబిఓ మహబూబ్ బాషాలను డిప్యూటీ డైరెక్టర్ వారు ప్రశంసించటంతో పాటు రేంజ్ స్టాఫ్‌కి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అటవీ క్షేత్రాధికారులు ప్రసన్న జ్యోతి, విశ్వేశ్వర రావు, నీలకంఠేశ్వర రెడ్డి, వరప్రసాద్, డివిజన్ ఆఫీస్ సూపర్డెంట్ వెంకట కృష్ణయ్య వారి సిబ్బంది, ఎపిజెఎఫ్ఓఎ మార్కాపురం యూనిట్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, రేంజ్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయి క్విజ్ పోటీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలలో రిజర్వ్ బ్యాంక్ ఇండియా స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరిం చుకుని డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆన్లైన్ క్విజ్ పోటీలను నిర్వహించ నున్నదని విద్యార్థులు ఈ సదవకాశన్ని ఉపయోగిం ంచుకుని విజయం సాధించాలని కళాశాల ప్రిన్సిపల్ బట్టు రమణారెడ్డి విద్యార్థులకు తెలిపారు. స్థానిక బియం డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్, కర్నూలు వారి ఆధ్వర్యంలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్విజ్ కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమ నిర్వాహకులు సిహెచ్ ఎహెజ్కేలు మాట్లాడుతూ మొత్తం 23 అంశాలపై ఆన్లైన్ ద్వారా క్విజ్ కార్యక్రమం జరుగుతుందని విద్యార్థులు ఈ నెల 17వ తేది సాయంత్రం లోగా ఇద్దరితో కూడిన జట్టుగా సిద్ధమై రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని 19 వతేది నుండి 21వ తేదిల మధ్య ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటలలోపు ఎప్పుడైనా ఏరోజైన జట్టు ఆన్లైన్ ద్వారా వారికి ఇవ్వబడిన యూజర్ ఐడి పాస్వర్డ్తో లాగిన్ అయ్యి రాష్ట్ర, జోనల్ లేదా నేషనల్ స్థాయిలలో ఏదైన ఒక ఆప్షన్ ఎంచుకొని ఇవ్వబడిన 36 ప్రశ్నలకు జవాబులు 15 నిమిషాలలో పూర్తి చేయాలని నిర్వాహకులు యెహెజ్కేలు అన్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపు సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు 2 లక్షలు, 1.5 లక్షలు, 1 లక్ష కాగా జోనల్ లేక జాతీయ స్థాయిలలో గెలుపును కైవసం చేసుకున్న వారికి లక్షలలో నగదు బహుమతులు ఉండటం విశేషమని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని విజయం సాధించాలని బట్టు రమణారెడ్డి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బట్టు రమణారెడ్డి, కళాశాల డైరెక్టర్ బట్టు రిత్విక్ రెడ్డి, అధ్యాపకులు, బెంజిమెన్, మహబూబ్ బాషా, మల్లికార్జున, వెంకటరెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి, అధ్యాపకులు శ్రీనివాస్, విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బోయపాలెం అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరు, భోజనం మెనూ, స్టాకు వివరాల రికార్డులను పరిశీలించారు. హాజరు పట్టికలో పదిమంది పిల్లలు నమోదు చేయబడి నలుగురు మాత్రమే ఉన్నారు. మిగతా ఆరు మంది చిన్నారులు ఎక్కడా అని అంగన్వాడీ కార్యకర్తను ప్రశ్నించారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లల సంఖ్యను పెంచాలని సూచించారు. చిన్నారుల మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం నాణ్యతగా ఆహారము అందించాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాణ్యమైన పప్పులు నూనె, గుడ్లు, ఖర్జూరాలు, బాలామృతం తదితర ఆహార పదార్థాలు సక్రమంగా అందించక పోతే సహించేది లేదని హెచ్చరించారు.



## పేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ ఆధ్వర్యంలో, నాగార్జున మెడికల్స్ రాచమల్లు జగదీశ్వర్, జస్వంత్‌ల పుట్టినరోజు సందర్భంగా ధేనువకొండ కు చెందిన పేద మహిళ షేక్ మీరాభికి కుట్టు మిషన్ వితరణ శుక్రవారం జరిగినది. పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమం చేసినందుకు రాచమల్లు జగదీశ్వర్ జస్వంతులకి రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మొహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ దేవ పాలన, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, జ్యోతి చంద్రమౌళి, అళహరి హరి ప్రసాద్,సంకా సుబ్రహ్మణ్యం బాబు, తమ్మన శ్రీనివాసరావు రాచమల్లు రాధిక పాల్గొన్నారు. తన కుటుంబ పోషణకు ఉపయోగ పడే మిషన్ వితరణ చేసినందుకు రోటరీకి, దాతలకు షేక్ మీరాభి ధన్యవాదాలు తెలియజేశారు. పుట్టినరోజు కేక్ కట్ చేసి జగదీశ్వర్, జస్వంత్ ల కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## నాటు సారా బట్టీలు ధ్వంసం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం ఉయ్యాలవాడ సగిలేరు వాగు అటవి ప్రాంతంలో నాటుసారా కాస్తున్న బత్తుల రామయ్య, షేక్ బచ్చా సాబ్ ల వద్ద నాటుసారా తయారీ కోసం ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, వారి నుండి 20లీటర్ల నాటు సారా స్వాదీనం చేసుకొని వారిపై కేసునమోదు చేసినట్లు గిద్దలూరు అర్బన్ సీఐ వారి బృందం తెలిపారు.



## శభాష్ సమర్థవంతంగా సేవలు

పామూరు, మేజర్‌న్యూస్: ఎన్నడూ లేని విధంగా పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలలో సీఐ బీమా నాయక్ సమర్థవంతంగా విధులు నిర్వహించి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. శుక్రవారం టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు సర్కిల్ కార్యాలయంలో సీఐ బీమా నాయక్, ఇంచార్జ్ ఎస్ఐ వెంకట రాజేష్‌లను కలిసి అభినందనలు తెలిపారు. పట్టణంతో పాటు మండలంలో గణనాథుని నిమజ్జన వేడుకలలో ఎలాంటి అవాంఛనయ సంఘటనలు జరగకుండా సమర్థ వంతంగా బాధ్యతలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. నిమజ్జన వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టా బాధ్యతలు తీసుకోవడం పట్ల పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, ఆరెకొండ హరిప్రసాద్, కావేరి రసూల్, గుత్తి మహేష్, మండ్లా రమణయ్య, గోళ్ళ వీరబాబు, పోకా వినోద్, శేషం మోషే పాల్గొన్నారు.

# వైభవంగా శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు

- చీమకుర్తి హరిహర క్షేత్రంలో కేక్ కట్ చేసి సంబరాలు
- అభిమానులు విస్తృతంగా సేవా కార్యక్రమాలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు చిమకుర్తి హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ. గిరి బాబు ఆద్వర్యంలో లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలలో శిద్దా రాఘవరావు అభిమానులు, శ్రేయోభిలాషులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహిళా విభాగ్, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్ నాయకులు, గ్రానైట్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏ. గిరి బాబు ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేశారు. అనంతరం భారీ గజ మాలతో సత్కరించారు. ఆలయ సిబ్బంది గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ బాలికల హాస్టల్ చెందిన 200 మంది విద్యార్థినులకు కాస్మటిక్స్ కిట్స్, పాతిమీద పాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి వంట గ్యాస్ ఏడాది అయ్యే వ్యయానికి సరిపడ నగదును పాఠశాల సిబ్బందికి శిద్దా రాఘవరావు దంపతులు అందచేశారు. ఆలయ అర్చకులు, శ్రీశైలం దేవస్థానం వేద పండితులు, శ్రీ హరిహర క్షేత్రం అర్చకులు సుబ్రమణ్యం శర్మ,హరి కుమారా చార్యులు, హరికృష్ణ శర్మ,కృష్ణ శర్మ శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వదాలు అందచేసారు. ఈ వేడుకలలో శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులు, కాట్రగడ్డ రమణయ్య, దర్శి, చిమకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖులు, శ్రేయోభిలాషులు ఆర్యవైశ్య జిల్లా నాయకులు, చీమకుర్తి, దర్శి, ఒంగోలుకు చెందిన ఆర్యవైశ్య మహిళా విభాగం, ఆర్యవైశ్య యువజన నాయకులు, వాసవి సేవాదళ్ నాయకులు, చీమకుర్తి కి చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిద్దా లక్ష్మీ పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు.



## వినాయకునికి మాగుంట ప్రత్యేక పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా ఒంగోలులోని బికే అపార్ట్మెంట్‌లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. వినాయకునికి ఎంపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. మాగుంట వెంట అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్, కండె శ్రీనివాసులు, చిటితోటి సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసులు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు సహాయం అందజేత మంత్రి గొట్టిపాటి



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ టిడిపి నాయకులు విజయవాడ వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. విజయవాడ నగరంలో ఇంటింటికి తిరిగి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, స్థానిక విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొని ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానికులు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పొదిలి పట్టణ మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యం

**టీడీపీ సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ**





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వ పాలనలో గ్రామాలలో మౌలిక వసతులపై అధికారులు, రాజకీయ నాయకులు దృష్టి పెట్టి ఉంటే ఇలాంటి సమస్యలు వచ్చేవి కావని నిజాంపట్నం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ అన్నారు. నిజాంపట్నం పంచాయతీ శివారు ఎక్స్ మిల్ట్రీ కాలనీ గ్రామంలో ఉన్న పలు సమస్యలపై గ్రామ ప్రజలు రామకృష్ణ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన గ్రామంలో శుక్రవారం పర్యటించారు. గ్రామ ప్రజలను సమస్యలపై అలిగి తెలుసుకున్నారు. త్రాగునీటి ఫిల్టర్ చేసే పంప్ హౌస్ ను పరిశీలించారు. త్రాగు నీటని సరఫరా చేసే పంపు తుప్పు పట్టి అధ్వాన స్థితిలో ఉండటం మరియు నీటిని శుభ్రపరిచే ట్యాంకు నాచుతో పేరుకుపోయి అశుభ్రంగా ఉండటం గమనించి వెంటనే అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను తెలియపరిచారు. ఈ పంప్ లైన్ ద్వారా కాలనీ, థామస్ పేట, వీర రాఘవయ్య కాలనీ, ఎస్టి కలనీ, నిజాంపట్నం గ్రామాలకు త్రాగునీరు సరఫరా అవుతుందని అలాంటి పంప్ లైన్లో అద్వాన స్థితిలో ఉం టే అధికారులు ఇప్పటివరకు ఎందుకు చర్యలు చేప ట్లేదని ఆయన అన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు నాణ్యమైన త్రాగు నీటిని అందించాలని రామ కృష్ణ అధికారులను కోరారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామం లో రహదా రుల ఇరువై పులా ముళ్ళ చెట్లు పెరిగి రోడ్డుకు అడంగా ఉండటంతో ప్రోక్లయంతో దగ్గరుండి చెట్లను తొలగించారు. పేరుకు పోయిన ఈ చెట్ల వల్ల విషపురుగులు వృద్ధి చెంది గ్రామాల్లోకి ప్రవేశిస్తాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లా డుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టిడిపి ప్రభుత్వం తోనే సాధ్యమ న్నారు. మీకు ఎటువంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఎల్లప్పుడు మీకు అందు బాటు లో ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు ఇమ్రాన్ ఖాన్, దొం తి పోయిన నాగరాజు, కన్నా నాగరాజు (సిద్ధాంతి), శీలం కోటేశ్వరరావు, పవన్, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# దివ్యాంగ సంక్షేమాధికారిణి అర్చనపై చర్యలు తీసుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో శ్రీలతని కలిసి ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.అర్చన మీద విజిలెన్స్ విచారణ (అసమర్ధ అధికారిని) జరపమని జాతీయ విభిన్న ప్రతిభ వంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్ సులోచన రాణి ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే ప్రకాశం జిల్లాలో దివ్యాంగులకు ప్రభుత్వం నుండి వస్తున్న పలు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను సకాలంలో అర్హులైన దివ్యాంగులకు అందజేయడంలో ప్రస్తుత ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.అర్చన నిర్లక్ష్య పూరితమైన నిర్ణయాలతో దివ్యాంగుల అభివృద్ధిని అడ్డుకుంటున్న వైనం. ప్రకాశం జిల్లా ఒంగోలు శిక్షణ, ఉత్పత్తి కేంద్రం (టి.సి.పి.సి)లో తయారయ్యే ట్రై సైకిళ్ల తయారీని గత సంవత్సర కాలంగా గుత్తేదారుడికి అసిస్టెంట్ డైరెక్టర్‌కి ఏ విషయంలో వివాదాలొచ్చాయో తెలియదు కానీ సంవత్సర కాలంగా దివ్యాంగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయవలసిన ట్రై సైకిళ్ళు తయారీకి నోచుకోలేదు. ఒంగోలు శిక్షణా, ఉత్పత్తి కేంద్రంలో తయారయ్యే ట్రై సైకిళ్లు ప్రకాశం జిల్లాతో పాటు బాపట్ల, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణ , గోదావరి జిల్లాలకు సరఫరా చేయటం జరుగుతుంది. గురజాల అర్చన వలన ప్రకాశం జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ఏడు జిల్లాలకు సకాలంలో ట్రై సైకిళ్లు అందటం లేదు. ఈ విషయాన్ని గతంలో కూడా తెలియపరిచిన చర్యలు తీసుకోలేదన్నారు.

ఐ డోంట్ కేర్... అన్నట్టు ఉంది ఏ.డీ. వ్యవహారం. ప్రకాశం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖలో జరుగుతున్న పలు అక్రమాల మీద విజిలెన్స్ విచారణ జరపటానికి ఆదేశాలు ఇవ్వగలరని వేడుకుంటున్నాము. దీనితోపాటు పలు ప్రముఖ దినపత్రికల్లో వచ్చిన కథనాలను కూడా జత పరచటం జరిగిందని డిఆర్వోకి తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, గౌరవ అధ్యక్షులు బాణవత్ వెంకటేశ్వరరావు వి.హెచ్.పి.ఎస్. నగర అధ్యక్షులు ఉలిచి కోటేశ్వరరావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# 18న జనసేనలోకి కంది రవి శంకర్

**పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ పారిశ్రామిక వేత్త కంది రవిశంకర్ జనసేన పార్టీలోకి వెళ్లనున్నారు. ఈనెల 18వ తేదీన మూహర్తం ఖరారు అయ్యింది. పార్టీ అధినేత, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన కంది రవి శంకర్ ఒంగోలు నివాసి. ప్రముఖ పారిశ్రామిక వేత్త. రాజకీయ ప్రజాప్రతినిధులతో బంధుత్వం, సన్నిహిత సంబంధాలు కల్గి ఉన్న వ్యక్తి. ఒంగోలులో కాపు సామాజిక వర్గానికి అత్యంత ఆప్తుడు. రాజకీయ వివాదస్పదుడు కారు. సేవా గుణం కల్గిన వ్యక్తి. ఆపదలో ఉన్న వారికి సహాయ సహకాలు అందిస్తూ దాతృత్వం చాటుతుంటారు. అలాంటి వ్యక్తి జనసేన పార్టీలోకి వస్తుండటంతో కంది రవి శంకర్ ప్రొఫైల్ చూసిన జనసేన అధిష్టానం కాని కూటమి పార్టీల పెద్దల నుండి సానుకూతల వచ్చింది. దీంతో కంది రవిశంకర్ జనసేనలోకి రావడం మూహర్తం ఖరారైయ్యింది. ఈనెల 18వ తేదీన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు.



## పారిశుద్ధ్యం పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సాయిబాబా థియేటర్ పరిసర ప్రాంత ప్రజలు ఫిర్యాదు మేరకు పర్యటించారు. వార్డులో గత కొన్ని రోజుల నుండి చెత్త చెదారముతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని చైర్మన్ దృష్టికి తీసుకవచ్చారు. చెత్తా చెదారాన్ని తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. సాయిబాబా థియేటర్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ ప్రాంతాన్ని తీసివేసి త్వరలో చెత్తబుట్టలు ఏర్పాటు చేయుటకు కమిషనర్ ద్వారా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పారిశుద్ధ్యం లోపిస్తే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. శానిటేషన్ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయకపోతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, పి.అరుణోదర్ తదితరులు పాల్గొన్నారు.



## మనుషుల ఆరోగ్యంపై పురుగుమందులు ప్రభావం

అద్దంకి, మేజర్‌న్యూస్: మనుషుల ఆరోగ్యంపై పురుగు మందులు ప్రభావం ఉంటుందని వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ అన్నారు. మండలంలోని బొమ్మనంపాడు, కలవకూరు గ్రామాల్లో పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో మాట్లాడారు. విచ్చలవిడిగా ఎరువులు, పురుగుమందులు వాడకం వలన భూమి ఆరోగ్యం, మనుషుల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో గాలివాలుకి అనుకూలంగా ఉండి పిచికారీ చేయాలన్నారు. కళ్లకు అద్దాలు పెట్టుకోవాలని, శిరస్త్రాణం ధరించాలని, పురుగుమందులు చేతులతో నేరుగా కలపరాదన్నారు. పురుగుమందులు అధికంగా వాడటం వలన మనుషుల పునరుత్పత్తి, కంటి చూపు, చర్మసంబంధిత వ్యాధి, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాల బారిన పడేప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈవో కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## పొదిలిలో నిఘా నేత్రాలు ఏర్పాటు

పొదిలి, మేజర్ న్యూస్ :పట్నంలోని అన్ని సెంటర్లలో నిఘా నేత్రాలను ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో సీఐ టీవెంకటేశ్వర్లు మేరకు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ వి వేమన తెలిపారు. గతంలో 16 నిఘ నేత్రాలు ఉండేయని, వాటిలో కొన్నింటికి మరమ్మ త్తులు చేయించడంతోపాటు, నాలుగు కొత్తవి కూడా ఏర్పడడం జరిగింది ఏర్పాటు చేయడం జరి గింది అన్నారు. వీటివల్ల దొంగతనాలు,అనుకోని సంఘటన జరిగిన పసికట్టేవీలు కలుగుతుంది అన్నారు.

## వరదబాధితులను ఆదుకొనేందుకు విరాళాలు అందజేత

### - ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్‌కుమార్‌కు అందజేసిన పలు గ్రామాల టిడిపి నాయకులు





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : విజయవాడ వరదబాదితులను ఆధుకునేందుకు పలువురు దాతలు ముందుకువచ్చి వారిదాతృత్వాన్ని చాటుకుంటున్నారని సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్‌కుమార్ తెలిపారు. నాగులుప్పలపాడు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మారెళ్ళ వెంకట శేషయ్య 1,10,000 రూపాయలు అందజేశారు.

ఈదుమూడి గ్రామం :

ఈదుమూడి గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ ఆళ్ల ప్రేమ్ చంద్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తమ వంతుగా విరాళాలు సేకరించి 55,555 రూపాయలను శుక్రవారం ఒంగోలులోని సంత నూతలపాడు శాసనభస్యులు బి.ఎన్. విజయ్‌కుమార్‌ని కలసి వారి నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు బాచిన అశోక్ బాబు, రవి, గరటయ్య, సుబ్బారావు, బాబురావు, మరిదాసు, సామ్యూల్, కొండయ్య, దిలీప్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరు అవగాహన కల్పించుకోవాలి



కొరిశపాడు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు కండోమ్, సురక్షిత లైంగిక అలవాట్లపై అవగాహన కలిగి ఉండాలని హెల్ప్ మేదరమెట్ల టి.ఐ. అవుట్ రిచ్ వర్కర్ ఆర్. కృష్ణవేణి పేర్కొన్నారు. శుక్రవారం బాపట్ల జిల్లా, హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి.ఐ. మీకు తెలుసా ఐ.ఇ.సి. అవగాహన కార్యక్రమలో భాగంగా మేదరమెట్ల ఎస్టీ కాలనీలో కండోమ్ వినియోగం , సురక్షితలైంగిక అలవాట్లపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు లక్షలకు పైగా హెచ్.ఐ.వి. ఎయిడ్స్ బాధితులు ఉన్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమని, దీనికి ముఖ్యకారణం కండోమ్ వినియోగం గురించి తెలియక పోవడం, విచ్చలవిడి శృంగారానికి పాల్పడటం వలన అనేక మంది హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధికి గురవుతున్నారని, దీన్ని నియంత్రించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకోసమే ప్రభుత్వం 'మీకు తెలుసా' అవగాహన కార్యక్రమాన్ని ఎనిమిది వారాలపాటు ఏర్పాటు చేసి ప్రజలు హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధికి గురికాకుండా తగు సూచనలు సలహాలు ఇవ్వాల్సిన బాధ్యత మనందిరపై ఉందని హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నిర్మూలన కొరకు సూచనల కొరకు జాతీయ టోల్ ఫ్రీ 1097 ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఈ. సువార్త, శారధ, నయోమి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఎన్ఆర్ఎమ్ పాఠశాలలో హిందీ దివస్



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎస్‌బిఎన్ ఆర్ఎం పాఠశాలలో హిందీ దినోత్సవాన్ని శుక్రవారం పాఠ శాల యాజమాన్యం బంధు వుల నారాయణరెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ రేవతి అధ్యక్షత వహించారు. అలాగే పాఠశాల హిందీ ఉపాధ్యాయులు విద్యార్థులచే హిందీకి సంబంధించిన వ్యాసరచన పోటీలు, వకృత్వపు పోటీలు నిర్వహించి, హిందీ ప్రాముఖ్యతను వర్ణిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కుర్రవానిపాలెంలో వైద్యశిబిరం

కొరిశపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కుర్రవాని పాలెం గ్రామంలో శనివారం ఉచిత వైద్యశిభిరం నిర్వహించనున్నట్లు ప్రముఖ న్యాయవాది గ్రామ సర్పంచ్ నాదెండ్ల దశరథరామయ్య తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్ సహకారంతో ఒంగోలు కిమ్స్ వైద్యుల పర్యవేక్షణలో ఈ వైద్యశిభిరం ఏర్పాటు చేస్తున్నామని ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ప్రజలు వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని, అందరు ఈ వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, భోజనం వసతి కూడా ఏర్పాటుచేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



## ఎఆర్‌టి పేషెంట్స్‌కు నిత్య అన్నదానం ప్రారంభం

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని చీరాల ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్లోని ఏఆర్‌టిలో మందులు వాడుతున్న పేషెంట్స్‌కు నిత్యా అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ నిత్యా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడానికి బాపట్ల జిల్లాలోని చీరాలలో చైతన్య మనోవికాసకేంద్రం చైర్మన్, ఫౌండర్ వెంకన్నబాబు ముందుకు రావడం జరిగింది. ఈ నిత్యా అన్నదాన కార్యక్రమం ప్రతిరోజూ ఏఆర్‌టికి మందుల కోసం వచ్చే పేషెంట్స్ కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా చీరాల డి.ఎస్.పి అయినా జగదీశ్ నాయిక్ మాట్లాడుతూ అందరికీ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఉదార స్వభావంతో ఈ నిత్యా అన్నదానకర్యక్రమము చేయడం మంచి శుభపరిమాణమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్, చీరాలఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ సుభాషిణి, హాస్పిటల్ ఆర్ఎంవో శ్రీకాంత్, ఎఆర్‌టి నోడల్ ఆఫీసర్ హరిబాబు, ఏపీసాక్స్ బాపట్ల జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీ బాషా, ఎఆర్‌టీ సిబ్బంది, ఐసీటీసీ పీపీటీసీటీ, డిఎస్ఆర్సి కౌన్సిలర్స్, ఎన్జీవో గ్రామసిరి పియం కె.వెంకటరావు, ఎఆర్‌టి పేషెంట్స్ పాల్గొన్నారు.



## పేస్‌లో పైతాన్ ప్రోగ్రామింగ్‌పై శిక్షణ

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజిలో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాం ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పైతాన్ ప్రోగ్రామింగ్‌పై వారం రోజుల పాటు జరిగిన నైపుణ్య శిక్షణా కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి రీసోర్స్‌పర్సన్‌గా ఎ.త్రినాధ్ వ్యవహరించారు. వారం రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు పైతాన్ ప్రోగ్రామింగ్‌పై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్, డా.జివికె మూర్తి, డీన్ అకడమిక్స్ డా.సి.వి.సుబ్బారావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.ఎస్.గిరిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు మాల ఉద్యోగస్తుల సంఘ సమావేశాన్ని జయప్రదం చేయాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగు సమావేశానికి జిల్లాలోని మాల ఉద్యోగులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కొండేపి నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరే కమిటీ అధ్యక్షులు పులగర కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం సాయంత్రం టంగుటూరులోని దళిత వాడలలో ఆయన పర్యటించి ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ వ్యతిరేకంగా మాలలంతా కదలి రావాలని కృష్ణయ్య మాలలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బి.రవీంద్ర, ఉపాధ్యక్షులు డి.రాంబాబు, బి. శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ కసుకుర్తి రాజు, జి.నాగేశ్వరరావు, రామకోటయ్య పాల్గొన్నారు.



## 'సీతారాం ఏచూరి' కి ఘననివాళులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సిపిఎం చీమకుర్తి మండల కమిటీ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. శుక్రవారం చీమకుర్తి పట్టణంలోని పంగులూరి కృష్ణయ్య భవన్‌లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. సంతాప సభకు మండల కార్యదర్శి పూసపాటి వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెంకట్రావు, పార్టీ ప్రజా సంఘాల మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, తొట్టెంపూడి రామారావు, కుమ్మిత శ్రీనివాసరెడ్డి, బెజవాడ శ్రీను, పొత్తూరి సురేష్, కొల్లూరి వెంకటేశ్వర్లు, నల్లూరి కృష్ణయ్య, కొండయ్య, వి.నాగేశ్వరరావు, పమిడి రామారావు, నరశింహారావు, సుదాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో బీజేపీ సభ్యత్వ నమోదు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఐలాండ్ సెంటర్లలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పిట్టు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సాంబశివారెడ్డి మాట్లా డుతూ బీజేపీ పార్టీ వల్లనే కులమతాలకు అతీతంగా అం దరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ కన్వీనర్ కొమ్మ నబోయిన మణి యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరు భవన్నారాయన, ఓ బి సి మోర్చా బాపట్ల జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, జగన్నాథరాజు, మ ండల ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాసరెడ్డి(ఎర్రశ్రీను), మండల ఉపాధ్యక్షులు నందిపాటి శివనాగమల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు కౌండిన్య సేవాసమితి లక్ష రూపాయల విరాళం



రేపల్లే, మేజర్‌న్యూస్: వరద ప్రభావం వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాల సహాయార్థం రేపల్లె కౌండిన్య సేవ సమితి వారి ఆధ్వర్యంలో లక్ష రూపాయల చెక్కును శుక్రవారం రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె కౌండిన్య సేవ సమితి సభ్యులు గుర్రం మురహరి రావు, సుబ్బారావు, టి.వి.ఎస్ శ్రీను, కేసన రవీంద్ర, కేసన రామకృష్ణ, పడమట సాంబయ్య, వాకా వెంకటేశ్వరావు, మాన్యం నాగబాబు, యార్లగడ్డ ప్రసాద్,కేసన నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలున్న ఆహార పదార్థాలను తీసికోవాలి



నగరం, మేజర్‌న్యూస్: తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహార పదార్థాలను తయారు చేసికోవాలో వివరించారు. తరచూ మునగాకు, చిరుధాన్యాలు భుజించటంతో వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుందంటూ వాటి ప్రాముఖ్యతను రేపల్లె ప్రాజెక్టు పరిధిలోని ధూళిపూడి సెక్టార్ సూపర్‌వైజర్ ఎల్. మంజుల వివరించారు. శుక్రవారం మండల పరిధిలోని కారంకి వారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. తొలుత అంగన్‌వాడీ టీచర్లు తయారుచేసిన పోషకాలున్న ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు మోహన కుమారి, అన్నామణి, పద్మలత, ఎంసిహెచ్‌పి, ఎఎన్‌ఎం, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వేమూరు 33/11కేవీ సబ్ స్టేషన్ మరియు పెరవలి 33/11కేవీ సబ్ స్టేషన్ నందు పిరియాడికల్ మైంటెనెన్సు నిమిత్తం శనివారం ఉదయం ఉదయం 8.30 నుండి మధ్యాహ్నాం 2.00 గం. ల వరకు, వేమూరు మరి యు పెరవలి సబ్ స్టేషన్స్ నందు విద్యుత్ సరఫరా నిలిపివేయబడు తుందని విద్యుత్ శాఖ ఏఈ శుక్రవారం తెలిపారు. కావున వేమూరు మండల ప్రజలు,రైతులు గమనించి సహకరించ వలసినదిగా ఆయన కోరారు.



# వరదల్లో ప్రజలు పడిన కష్టాలు వర్ణనాతీతం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఇటీవల సంభవించిన కృష్ణా నది వరదలలో లంక గ్రామాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు వర్ణనాతీతమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు.రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంస్థ అయిన బీసీ చైతన్య సమాఖ్య(కడప జిల్లా, ప్రొద్దుటూరు)అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు ఆధ్వర్యంలో,స్థానిక శాసన సభ్యులు గౌరవ శ్రీ నక్కా ఆనందబాబు గారి సలహా మేరకు శొంఠి.పూర్ణచంద్రరావు గారి కృషి మరియు సహకారంతో భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామ ంలో శుక్రవారం వరద బాధితులకు దుస్తుల కిట్లును కేసన శంకరరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శంకరరావు మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదలలో పట్టణాలలో కన్నా, లంక గ్రామాలలోని ప్రజలు వాణిజ్య పంటలను సర్వస్వం కోల్పోయారని, ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడం అభినందనీయ మన్నారు. ప్రభుత్వం అందించే తోడ్పాటు తో పాటు సంక్షేమ సంఘం సభ్యులు కూడా ముందుకు వచ్చి బాధి తులకు తోడ్పాటునందించటం సంతోషదాయకమ న్నారు. వాణిజ్య పైర్లు,పంటలు నష్టపోయిన రైతులను కౌలు రైతులను ప్రభుత్వం అధిక సాయంతో ఆదుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల భాస్కర్, సుంకర వేణు,కొత్తపల్లి శ్రీనివాసరావు,మేడగాని శ్రీనివా సరావు,గొల్లపు శ్రీనివాసరావు, గిద్దలూరు మల్లేశ్వర రావు, సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు క్రాంతి




కుమార్,గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ మహేష్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉయ్యూరు రాజ్ కిరణ్,చింతమోటు మాజీ ఎంపీటీసీ సొంఠి సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ కారంకి వెంకయ్య,గ్రామ ఉపసర్పంచ్ సొంఠి రామ కృష్ణ,గ్రామస్తులు సొంఠి పూర్ణచంద్రరావు, సొంఠి నాగయ్య, రాయన ప్రసాదరావు,జొన్నాదుల వెం కటేశ్వర రావు,కూరపాటి రఘురామయ్య పాల్గొన్నారు.

# వికాస కేంద్రం సేవలు నిరుపమానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: మానసిక వికలాంగుల ఉన్నతి కోసం ఉమా మనోవికాస కేంద్రం నిర్వహించిన సేవలు నిరుపమానమైనవని ఒంగోలు రెండవ పట్టణ సీఐ మేడా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఒంగోలు కర్నూలు రోడ్డులోని ఉమా మనోవికాస కేంద్రం 37 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వికాస కేంద్రంలో ఫౌండేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడా శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. సంస్థ నిర్వాహకులు చేస్తున్న సేవలుకు వ్యవస్థాపకులు ఎస్పీ రెడ్డి ని ప్రశంసించారు. అదే సందర్భంగా అక్కడ పనిచేస్తున్న మరియు ఇక్కడ ఉన్న సిబ్బందిని అభినందించారు. సంస్థ సేవలు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమా మనోవికాస కేంద్రం వ్యవస్థాపకులు ఎస్పి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## భూగర్భ విద్యుత్ వైర్లు వేయడంతో ఏర్పడిన గుంతలను పూడ్చండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో 132 కెవి డబల్ కేబుల్ అండర్ గ్రౌండ్ విద్యుత్ లైన్ మంగమ్మ కాలేజీ జంక్షన్ వద్ద నుండి కర్నూలు రోడ్డు పవర్ ఆఫీస్ వరకు భూగర్భ విద్యుత్ కేబుల్ వైర్లు వేయడం వలన గుంటలు ఏర్పడి రోడ్డు మరమ్మతులను కరెంటు డిపార్ట్మెంట్ వారు రోడ్డు వేయకుండా వదిలివేసిన గుంటలు పూడ్చి రోడ్డు వేయాలని కరెంటు ట్రాన్స్కో ఎస్ఈ కె. శ్రీనివాసరావు ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ తరపున అర్జీను అందజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మారెళ్ళ సుబ్బారావు, టీ. భక్త సింగ్ రాజు మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ కేబుల్ వలన ఏర్పడినగుంటల వలన వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. ప్రమాదాలు జరుగుచున్నవి వర్షాలు పడిన సందర్భంగా వాహనదారులు ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. వెంటనే గుంటలు పూడ్చిరోడ్డు వేయాలని ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని కోరారు. అండర్ కేబుల్ పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈ శ్రీనివాస రావు మాట్లాడుతూ రోడ్డు మరమ్మతులు ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి వేయిస్తామని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ కోశాధికారి బత్తుల ముసలారెడ్డి, నాయకులు చాగంటి వీర రాఘవులు, జి. భీష్మాచారి చౌదరి, పౌర సంఘాల సమైక్య కన్వీనర్ జీ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వరదల కారణంగా ఇల్లు మునిగిపోయి,సర్వశ్యం కోల్పోయిన విద్యార్థులకు ఈ రోజున వాసవి క్లబ్ భట్టిప్రోలు మరియు వెల్లటూరు అధ్యక్షులు బూర్లె సుబ్బారావు ఆధ్వర్యంలో పెసర్లలంక హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.బూర్లె త్రిశూలపాణిరావు జ్ఞాపకార్థం వారి భార్య సుగుణావతి, కుమారులు విజయ్ కుమార్,కిరణ్ కుమార్ విద్యార్థిని , విద్యార్థులకు.ఎగ్జామ్ ప్యాడు, పెన్ను,పెన్సిల్,ఎరైజర్, షార్ప్నర్, స్నాక్స్ ఐటమ్ పంచినారు.ఈకార్యక్రమమునకు ఐపిసి నంబూరు నాగభూషణ రావు,చెన్న వెంకట ఉమామహేశ్వరరావు,తూనుగుంట్ల శ్రీధర్, సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్, బొలిశెట్టి శ్రీనివాసరావు,క్లబ్ సెక్రటరీలు కొత్త నాగ వెంకట రవితేజ,మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ రోజు భోజనం పెట్టడం సంతృప్తిగా ఉంది

- జడ బాలనాగేంద్రం



ఒంగోలు, మేజర్‌న్యూస్: డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నందు ప్రతి రోజు ఇంటి భోజనంలా, విందు భోజనంలా పేదలకు, కూలీలకు, విద్యార్థులకు ఉచితంగా భోజన సదుపాయాన్ని కల్పిం చడం సంతృప్తిని ఇస్తుందని, ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి నిర్వాహ కులు జడ బాల నాగేంద్ర యాదవ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలి పారు. ఒంగోలు నగరంలోని డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నందు నిర్విరా మంగా శుక్రవారం 58వ రోజు ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్, డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నిర్వాహకులు జడ బాల నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రతిరో జు ఒంగోలు నగరంలో ఆకలితో ఉన్న వారికి ఉచిత భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నామని, ఇందుకు సహకరిస్తూ విరాళాలు అందజేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడ భోజనం చేస్తున్న పేదలు, కూలీలు, విద్యార్థులు, పలు వర్గాల ప్రజలు ఇంటి భోజన ముల, విందు భోజనంలా ఉందని సంతృప్తి వ్యక్తం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గా తన వంతు ఒం గోలు నగరంలో పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన లక్ష్యాలను ప్రజల్లోని తీసుకొని వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం సభ్యులు మెట్ల రామకృష్ణ, కోటా సుధా కర్, పార్శ కోటయ్య, నున్న శం కర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా సీపీఐ ప్రకాశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు షుమారు ఐదు లక్షలు విలువచేసే బియ్యము నూనె దుప్పటి కండువా తదితరు సామాన్లను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని ప్రతి కార్యకర్త విజయవాడ వరద బాధితుల కోసం గత వారం రోజులుగా నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన నిధిని సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ నేతృత్వంలో విజయవాడ తరలించడం జరిగింది. శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ, జిల్లా ఇన్‌ఛార్జ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జులు ఈశ్వరయ్య, అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర నాయకురాలు అక్కినేని వనజల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ బుడమేరు వరద కారణంగా విజయవాడ నగరం అతలాకుతలమైందన్నారు. ప్రజల ఆస్తులు పూర్తిగా వరదలో కొట్టుకుపోయాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వరద సాయం తక్షణమే అందించడం మానివేసి, కేవలం లెక్కలు వేసేందుకే పరిమితమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వం కోల్పోయిన వరద బాధితులకు అధిక మొత్తంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు సాయం అందించడంలో సిపిఐ ముందు వరుసలో ఉందన్నారు. ప్రకాశం జిల్లా సిపిఐ కార్యకర్తలు నిధి ఉత్సాహంగా సేకరించడమే కాకుండా, సకాలంలో ఆదుకోవడం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా సమితికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, పివిఆర్ చౌదరి, వై. రవీంద్రబాబు,కే వీరా రెడ్డి, సయ్యద్ యాసిన్,కొత్తకోట వెంకటేశ్వర్లు. ఎంఏ సాలార్, శ్రీరామ్ శ్రీనివాసరావు, ఎం. విజయ, ఆర్. లక్ష్మి, బి.రామయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్. కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఇఫ్రాజ్, సురేష్, ఇస్లాం, స్థాలిన్, విజయవాడ నగర కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, చిడితోటి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి

**- డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఉర్దూ జిల్లా అధికారిణి: నజ్మా కాతూన్**



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నంమండలంలో శుక్రవారం పలు ఉర్దూ పాఠశాలలను అకస్మాత్ తనఖీలు నిర్వహించిన ఉర్దూ పాఠశాలల డిప్యూటీ జిల్లా అధికారిణి(D I) నజ్మ కాతూన్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని నిజాంపట్నం, బావాజీ పాలెం, కొమరవోలు, మరియు దర్వాజపాలెం ఎంపీ యు పీ ఎస్ ఉర్దూ పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీ లించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పట్ల ఉపా ధ్యా యులు అంకితభావంతో పనిచేసిననాడే ఆ పాఠశా లలకు మంచి గుర్తింపు వస్తుందని ఆమె చెప్పారు. పాం శాలల రికార్డ్లను పరిశీలించారు. అయితే విద్యార్థులు హాజరు శాతం తగ్గినట్లు ఆమె గుర్తించారు. పిల్లలు ప్రతి రోజు పాఠశాలలకు వచ్చేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. మరలా నేను వచ్చేసరికి విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరు శాతం ఉండే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు.

## చికిత్స పొందుతూ అనుమానస్పద స్థితిలో మృతి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం గ్రామానికి చెందిన పెరుమాళ్ళ శ్రీనివాసరెడ్డి (41) 20 రోజుల క్రితం పొలాల్లో పాము కరిచినట్లు తెనాలి గవర్నమెంట్ హాస్పటల్లో చికిత్స పొంది ఇంటికి వచ్చి వినాయక నిమజ్జనానికి వెళ్లి పిట్టలవానిపాలెం లోని బండ్లమ్మ తల్లి గుడిలో పడుకున్నట్లు ఉదయానికి బాడీ పాయిజన్ అయినట్టు చికిత్స నిమిత్తం పిట్టలవానిపాలెం, చెరుకుపల్లి, గుంటూరు హాస్పటల్ లో చికిత్స చేయించి గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్ నందు చేర్పించారు అనుమాన స్థితిలో చనిపోయినట్లుగా డాక్టర్ తెలపగా తగు చర్య నిమిత్తం చందోలు పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఐఆర్- క్రైమ్ నెంబర్, 80/2024 అండర్ సెక్షన్ 194 భారతీయ నాగరిక సురక్ష సంహిత 13.09.2024 కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 109 పొగాకు బేళ్లు కొనుగోలు

కొండేపి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొండపిలోని పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం లోగ్రేడ్ ధర కేజీకి రూ.10లు మేర వ్యాపారులు తగ్గించి కొనుగోలు చేయడం జరిగిందని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన వేలంలో జువ్విగుంట, అయ్యవారిపాలెం, తంగేళ్ల, జాళ్లపాలెం, పీరాపురం గ్రామాలకు చెందిన రైతులు 1354 బేళ్లను వేలానికి తీసుకొని వచ్చారు. అందులో 109 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. వ్యాపారుల వివిధ కారణాలతో 345 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.358లు, కనిష్ట ధర కేజీ రూ.180లు సరాసరి ధర రూ.266.88లు వేలంలో 14 కంపెనీలకు సంబంధించిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతో పిల్లల పెరుగుదల

కొరిశపాడు, మేజర్‌న్యూస్: పోషణ మహోత్సవాలలో భాగంగా గర్భిణీ స్త్రీలకు, పిల్లల తల్లులకు పోషక ఆహారవిలువలపై అవగాహణా కార్యక్రమాన్ని కొరిశపాడు మండలంలోని, పి.గుడిపాడు గ్రామంలో నిర్వహించారు. బరువుతక్కువ ఉన్న పిల్లలకు గుర్తించి వారికి పౌష్టికాహారాన్ని మరియు అవసరమైన వైద్యపరీక్షలు, మందులు అందజేయాలని ఈ సందర్భంగా సి.డి.పి.ఓ. కృష్ణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మజ, అంగన్వాడీ కార్యకర్తలు సునీత, శారద, పూర్ణ తదితరులు పాల్గొని గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేశారు.

# నిరుపయోగంగా బాలికల వసతిగృహం

- నిర్మాణం పూర్తయినా ప్రారంభించని నాటి ప్రభుత్వం
- అరకొర వసతులతో బాలికల అవస్థలు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలోని కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి శాసనసభ్యులు కదిరి బాబురావు ప్రత్యేకకృషితో సాంఘిక సంక్షేమశాఖ బాలికలవసతి గృహం ఏర్పాటుకు సుమారు 1.95,000 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి 2019వ సంవత్సరం జనవరి నెలలో వసతిగృహం పనులకు శంఖుస్థాపన చేసి మొదటి సంవత్సరంలోనే వసతిగృహం నిర్మాణం పూర్తిచేసినా గతప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రారంభించకుండా నిరుపయోగంగా ఉన్నది. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాలలో 167 మంది బాలికలు చదువుతున్నారు. హైస్కూలు వరకు చదువుతున్న బాలికలకు శీలంవారిపల్లె ప్రభుత్వ బాలికల వసతిగృహం అరకొర వసతులతో ప్రైవేటుభవనం నందు ఏర్పాటుచేశారు. ప్లస్ కళాశాల విద్యార్థినులకు సుమారు 68మందికి స్థానిక కదిరిబాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాల యాజమాన్యం హాస్టల్, భోజన వసతిని గత రెండుసంవత్సరాలుగా ఏర్పాటు చేసినారు.సుమారు కోటితొంభైఅయిదు లక్షల రూపాయలు నిధులు ఖర్చుచేసి అన్నివసతులు సమకూర్చి బాలికల వసతి కోసం అన్నిసౌకర్యాలతో నిర్మించిన బాలికల వసతిగృహం భవనం నిరుపయోగంగా అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నది.నిర్మాణం పూర్తిఅయి గత వైసిపి ప్రభుత్వ పెద్దలు పాలకుల నిర్లక్ష్యం కారణంగా దురుద్దేశ్యంతో ప్రారంభించకుండా సుమారు 167మంది బాలికలకు సరైనవసతులు లేకుండా అవస్థలు పడుతూ కొందరు విద్యార్థినులు విద్యాభ్యాసానికి దూరం అవుతున్నారని రాష్ట్రంలో నూతనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినందున విద్యాశాఖమంత్రి నారా లోకేష్, జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ప్రత్యేక దృష్టితో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో బాలికల వసతిగృహాన్ని ప్రారంభించి బాలికల విద్యాభివృద్ధికి కృషిచేస్తారని విద్యార్థినుల తల్లిదండ్రులు పలువురు ప్రజలు వసతిగృహం ప్రారంభం కోసం ఎదురుచూస్తూ నిరుపయోగంగా ఉన్న బాలికల వసతి గృహాన్ని ప్రారంభించి అందుబాటులో తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

# సీపీఎం నేత సీతారాం ఏచూరికి నివాళి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ శుక్రవారం మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో సంతాప సభ కార్యక్రమం ఆ గ్రామ పార్టీ నాయకులు తన్నీరు సుబ్బారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు, కార్యకర్తలు సీతారాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా నాయకులు జి.శ్రీనివాసులు, వేసుపోగు మోజస్, సిపిఐ నాయకులు జి.బాలకోటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సీతారాం సేవలు గురించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎంలో జరిగిన తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహానేత వ్యక్తిత్వం ఆయన గురించి మరోసారి గుర్తు చేశారు అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం రాజీనేని పోరాటాలు చేసిన నేత సీతారామణి కొనియాడారు. దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని మరోసారి గుర్తు చేశారు అంతర్జాతీయగా మేధావిగా పేరుగాంచిన గొప్ప నేత సీతారామణి ఈ సందర్భంగా చెప్పారు. ఏలూరి ఆశయాల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలకు కొనసాగించాలని మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బెజవాడ శివయ్య, కెవి శేషయ్య, బెల్లం సుబ్బారావు, నారాయణరావు, మాధవ, యేసు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడిన వ్యక్తి ఏచూరి



టంగుటూరు, మేజర్‌న్యూస్: నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు పోరాడిన వ్యక్తి సిపిఎం అగ్రనేత, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి నాయకులు పేర్కొన్నారు. టంగుటూ రులో శుక్రవారం దివంగత సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలు మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ దివంగత సీతారాం ఏచూరి నమ్మిన సిద్ధాంతాల కొరకు తుది శ్వాస వరకు పేద ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తిని కొనియాడారు. ముఖ్యంగా సమాజంలోని అట్టడుగు వర్గాల హక్కులు కోసం రాజీలేని పోరాటం చేసి కమ్యూనిస్టు యోధుడిగా చరిత్రకి ఎక్కారని తెలిపారు. చివరి వరకు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తిని తెలిపారు. దేశం ఒక మంచి నాయకుడిని కోల్పోవడం దుర దృష్టకరమని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ వి.మో జెస్, నాయకులు టీ.రాము, ఎం.యానా ది, టి.వెంకట్రావు, టి.పాపారావు, డి.వెంక టేశ్వర్లు, పి.శ్రీను, సిపిఐ ప్రభాకర్, కాంగ్రె స్ నాయకులు సతీష్, టిడిపి నాయకులు కాలేషా బేగ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సూత్రాలపై ప్రజలకు అవగాహన తప్పనిసరి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులో సముద్రాల్లో కొత్తనీరు చేరడంతో ద్వారా తాగి నీరు ద్వారా మార్పులు జరగడంతో కొత్తనీరు తాగడం వల్ల రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిని తాగితే ఎటువంటి రోగాలు సోకవా అంటూ వావిలేటిపాడు గ్రామ సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ వెల్లడించారు. శుక్రవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో జలుబు దగ్గు జ్వరం ఉంటే వెంటనే ఆ లక్షణాలు కలిగి ఉంటే వెంటనే ఎంబిబిఎస్ వైద్యాధికారి సంబంధించి చికిత్స పొందాలన్నారు. ప్రస్తుతం గాలి మార్పిడి వల్ల జ్వరాలు సోకి అవకాశాలు ఉన్నందున ముందు జాగ్రత్త కోసం గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య కార్యకర్తలకు వెంటనే సమాచారం అందించాలన్నారు. ప్రధానంగా జ్వరాలు సోకిన ఉంటే వెంటనే ఆశా కార్యకర్తలు వారి వద్దకు వెళ్లి వారి వద్ద నుంచి రక్త నమోనాలను సేకరించి విషయాన్ని వైద్య అధికారికి తెలియపరచాలన్నారు. ప్రస్తుతం సీజన్ వ్యాధుల వల్ల ప్రైవేట్ వైద్యశాలకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యశాలలోనే ఉచితంగా చికిత్స చేయించుకునే విధంగా ప్రభుత్వం కల్పిస్తుందని వాటిని వినియోగించు కోవాలన్నారు. ప్రస్తుతం గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మురుగునీరు నిల్వ ఉండకుండా తొలగించే కార్యక్రమం బీజింగ్ పౌడర్ చెల్లించే కార్యక్రమం చేపట్టినట్టు ఆయన సందర్భంగా తెలిపారు ఆ గ్రామపంచా యతీ కార్యదర్శి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్యక్ర మాలు చేపట్టినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆరోగ్యం ఉండాలంటే ఆరోగ్య సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్ ఈ సందర్భంగా తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సదస్సును విజయవంతం చేయండి

## దళిత నేత నీలం నాగేంద్రరావు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు శనివారం ఒంగోలు అంబేద్కర్ భవనంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న సభకు ఎస్సీ ఐక్యతావాదులు హాజరుకావాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాగేంద్ర మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ జరగకుండా ఎస్సీ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు తీర్పుతో నిర్ణయించలేరని నాగేంద్ర ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్పులు, తొలగింపులు, సవరణలు చేయాలంటే రాజ్యాంగ సవరణ ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని నాగేంద్ర అన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చాక ఈ దేశంలో అంటరానితనానికి గురైన కులాలను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చిది కాన్సిట్యూషన్ (షెడ్యూల్డ్ క్యాస్ట్) ఆర్డర్ 1950ని తేదీ 10-08-1950 న జారీ చేశారన్నారు. దళిత వ్యతిరేకుల భారీ నుంచి ఎస్సీ రిజర్వేషన్లను కాపాడేందుకు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 341 తీసుకువచ్చారని, ఆర్టికల్ 341 సవరణ చేయకుండా, సుప్రీం కోర్టు తీర్పుతో రిజర్వేషన్లను వర్గీకరించలేరని, వర్గీకరించాలని చేసే ప్రయత్నం, దళితులను కులాల వారీగా, కులాల్లో ధనికా పేద వర్గాల వారీగా విడగొట్టేందుకే అని నాగేంద్ర అభిప్రా యపడ్డారు. మనువాదుల కుట్రని, బిజెపి కుతంత్రాన్ని దళితులు అర్థం చేసుకోవాలని, శనివారం ఒంగోలులో జరిగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభను విజయవంతం చేయాలని నాగేంద్ర పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.